నీలగిరి ఎక్స్‌ప్రెస్
తెలుగు దిన పత్రిక
RNI - TELTEL/2023/87644

**నీలగిరి నిత్యపద్యం**

ఆటవెలది

సులువుగ తెగిపోదు సున్నిత దారంబు
పెనుగులాటతోడ వీడిపోవు
బంధములును గూడ పగతోడ యట్లుయే
శాంతి, సత్యములన సర్వశుభము

మీ
విజయప్రసాద్ నలుమాసు
తెలుగు బోధకులు,కవి

**విలేకరులు కావలెను**

తెలంగాణ &ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్):
& చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు -ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు
-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా
WHATS APP నంబర్:-
9705770909 సంప్రదించండి.

సంచిక : 17 | సంపుటి : 3 | తెలంగాణ | ఆంధ్రప్రదేశ్ | గురువారం | 21-05-2026 | పేజీలు-8 | వెల: రూ. 5.00



# అవినీతిపై..ఉక్కుపాదం

- తమిళనాడు సీఎం విజయ్ సంచలన పథకం
- ప్రభుత్వ ఉద్యోగులలో అవినీతి అంతానికి కొత్త నిర్ణయం
- రూ. వెయ్యి లంచం తీసుకున్నట్లు ఆధారాలు చూపితే లక్ష రివార్డ్
- ప్రజలకు బంపర్ ఆఫర్ ప్రకటించిన దళపతి
- పదింటికే ఉద్యోగులు సచివాలయానికి రావాలని నోటీస్

2

**వెయ్యి లంచానికి.. లక్ష రివార్డ్!**



## మెడికల్ షాప్‌ల బంద్ సక్సెస్!

- ఆన్‌లైన్ ఫార్మసీలపై తిరుగుబాటు..
- ఇంటర్నెట్ ఔషధ విక్రయాలకు వ్యతిరేకంగా 'ఆల్ ఇండియా కెమిస్ట్స్' గర్జన
- ప్రిస్క్రిప్షన్ లేని విచ్చలవిడి బిజినెస్‌తో లైసెన్స్‌డ్ డ్రగ్గిస్టులకు భారీ నష్టం
- మానవతా దృక్పథంతో అత్యవసర మందుల సరఫరా.. రోగులకు తప్పిన ఇబ్బందులు
- కలెక్టర్ల ద్వారా ప్రధానికి వినతిపత్రాలు సమర్పించిన అసోసియేషన్

న్యూఢిల్లీ మే 20 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)
ఆన్‌లైన్‌లో విచ్చలవిడిగా జరుగుతున్న ఔషధాల విక్రయాన్ని నిరసిస్తూ ఆల్ ఆండియా కెమిస్ట్స్, అండ్ డ్రగ్గిస్ట్‌ల యూనియన్ దేశ వ్యాప్తంగా బుధవారం నిర్వహించిన ఒక రోజు సమ్మె విజయవంతమైంది. మానవతా దృష్టితో తాము తీసుకున్న నిర్ణయం కారణంగా అత్యవసర, ముఖ్యమైన మందులు అవసరమైన రోగులకు ఎలాంటి ఇబ్బందులు రాలేదని యూనియన్ పేర్కొన్నది.దేశంలోని తమ అసోసియేషన్ సభ్యులుగా ఉన్న వారందరూ సమ్మెలో పాల్గొని పూర్తిగా విజయవంతం -మిగతా 2 లో



## నేటి నుంచి సరస్వతీ పుష్కరాలు

- సరస్వతీ అంత్య పుష్కరాలకు ఘనంగా ఏర్పాట్లు..
- 30 నుంచి 40 లక్షల మంది భక్తులు వస్తారని అంచనా
- ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు
- భక్తులకు సీఎం శుభాకాంక్షలు తెలిపిన సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్ మే 20 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)
సరస్వతీ అంత్య పుష్కరాలను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. మే 21వ తేదీ నుంచి జూన్ 1వ తేదీ వరకు కాళేశ్వరం వద్ద జరిగే సరస్వతీ అంత్య పుష్కరాలకు రాష్ట్ర ప్రభుత్వం విస్తృత ఏర్పాట్లు చేసిందని తెలిపారు. పుష్కర స్నానాలు ఆచరించేందుకు తరలి వచ్చే భక్తులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా చూడాలని సీఎం అధికారులను ఆదేశించారు. భక్తుల రాకపోకలకు ఆటంకం లేకుండా ట్రాఫిక్ నియంత్రణ చేయాలని చెప్పారు. -మిగతా 2 లో

# ఇన్వెస్ట్ తెలంగాణ

### పెట్టుబడుల ఆకర్షణ కోసం ప్రత్యేక సెల్ ఏర్పాటు

- ఎస్కార్ట్ ఆఫీసర్‌గా గ్రూప్-1 అధికారి
- తమిళనాడు, గుజరాత్ పారిశ్రామిక విధానాల అధ్యయనం
- బుల్లెట్ ట్రైన్ కోసం భూసేకరణ
- డేటా సిటీ కోసం 1,500 ఎకరాలు
- ప్రజా ప్రతినిధులు, సివిల్ సర్వీస్ అధికారులు, జర్నలిస్ట్ లకు 500 ఎకరాలు
- భారత్ ఫ్యూచర్ సిటీలో భూ కేటాయింపులు, పరిశ్రమల ఏర్పాటుపై సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష

హైదరాబాద్ మే 20 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)
రాష్ట్రంలోకి పెట్టుబడులను ఆకర్షించేందుకు 'ఇన్వెస్ట్ తెలంగాణ' పేరుతో ప్రత్యేక సెల్‌ను ఏర్పాటు చేయాలని సీఎం ఏ రేవంత్‌రెడ్డి అధికారుల్ని ఆదేశించారు. దీని కోసం ప్రత్యేక వెబ్‌సైట్, లోగోను ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలని చెప్పారు. ఇన్వెస్ట్ తెలంగాణ ప్రత్యేక కార్యాలయాన్ని భారత్ ఫ్యూచర్ సిటీలో ఏర్పాటు చేసి, దానికి గ్రూప్-1 అధికారిని ఎస్కార్ట్ ఆఫీసర్‌గా నియమించాలని సూచించారు. తమిళనాడు, గుజరాత్ రాష్ట్రాల్లోని పారిశ్రామిక విధానాన్ని అధ్యయనం చేసి, తెలంగాణ పాలసీని అంతకంటే మెరుగ్గా, ఆకర్షణీయంగా రూపొందించాలని చెప్పారు. భారత్ ఫ్యూచర్ సిటీలో భూ కేటాయింపులు, -మిగతా 2 లో







## మెలోనికి మెలోడీ..

- టాఫీలను బహూకరించిన ప్రధాని మోదీ
- రోమ్ వీధుల్లో లేట్‌నైట్ విహారం

రోమ్
ప్రధాని నరేంద్ర మోదీ ఇటలీ పర్యటన సందర్భంగా ఆ దేశ ప్రధాని జార్జియా మెలోనికి ఒక ప్యాక్ మెలోడీ టాఫీలను బహుమతిగా ఇచ్చారు. ఈ సందర్భంగా ఆన్‌లైన్‌లో పోస్ట్ చేసిన ఒక వీడియోలో.. నీలిరంగు బంద్‌గాలా సూట్‌లో ఉన్న ప్రధాని తెల్లసూట్‌లో ఉన్న మెలోనీకి ప్రసిద్ధ మెలోడీ క్యాండీల బ్యాగ్‌ను అందజేస్తుండగా, ఇద్దరు ప్రధానులు నవ్వుతూ కన్పించారు. కాగా, బుధవారం జరిగే దౌత్య సమావేశానికి ముందు మోదీ, మెలోనీ మంగళవారం సాయంత్రం రోమ్‌లో ఆహ్లాదంగా విహరించారు. కారు ప్రయాణం, డిన్నర్ సమావేశం, ప్రత్యేక కొలోసియం సందర్శనలో పాల్గొన్నారు. ఐదు దేశాల పర్యటనలో భాగంగా మంగళవారం ఇటలీకి చేరిన ప్రధాని మోదీకి మెలోనీ స్వాగతం పలికారు. పర్యటనకు సంబంధించిన గ్లింప్స్‌ను ఇద్దరు నేతలు సామాజిక మాధ్యమంలో పంచుకున్నారు. -మిగతా 2 లో

## జమిలి ఎన్నికలతో రూ.7 లక్షల కోట్ల ఆదా


2 లో



## సూర్యాస్త్ర ప్రయోగం సక్సెస్

- భారత రక్షణ వ్యవస్థకు 'నిబే' అస్త్రం!
- స్వదేశీ పరిజ్ఞానంతో లాంగ్ రేంజ్ రాకెట్ సిస్టమ్ రూపకల్పన
- 150 కి.మీ, 300 కి.మీ వెర్షన్లలో అద్భుత కచ్చితత్వం
- ఆర్మీ కొనుగోళ్లకు కేంద్రం సిద్ధం.. విదేశీ దిగుమతులకు బ్రేక్

న్యూఢిల్లీ:మే 20 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)
దేశీయ రక్షణ రంగంలో సరికొత్త మైలురాయి నమోదైంది. 'నిబే లిమిటెడ్' అనే ప్రైవేట్ సంస్థ పూర్తి స్వదేశీ సాంకేతికతతో రూపొందించిన 'సూర్యాస్త్ర' లాంగ్ రేంజ్ గైడెడ్ రాకెట్ సిస్టమ్‌ను ఒడిశాలోని చాందీపూర్ నుంచి విజయవంతంగా పరీక్షించారు. -మిగతా 2 లో



## ఆసిఫాబాద్ లో ఇందిరమ్మ పండుగకు రాష్ట్ర ముఖ్యమంత్రి రాక

- రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం అభివృద్ధి కోసం కృషి చేస్తుంది
- రాష్ట్ర గృహ నిర్మాణ, రెవెన్యూ, సమాచార, పౌర
- సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

ఆసిఫాబాద్ మే 20 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)
కుమ్రంభీమ్ ఆసిఫాబాద్ జిల్లాలో జూన్ 2వ తేదీన జరగనున్న ఇందిరమ్మ పండుగలు రాష్ట్ర ముఖ్యమంత్రి పాల్గొంటారని రాష్ట్ర గృహ నిర్మాణ, రెవెన్యూ, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లాలో పర్యటించనున్న ప్రాంతాలను బుధవారం రాష్ట్ర అబ్కారీ -మద్య నిషేధ, పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు శాఖ మంత్రి, జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు, శాసనమండలి సభ్యులు దండే విఠల్, జిల్లా కలెక్టర్ కె.హరిత, బెల్లంపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం వినోద్, అధికారులతో కలిసి సందర్శించి ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం, -మిగతా 2 లో



## జనగణనలోనే కులగణన

- మినహాయించాలని పిల్ కొట్టివేసిన సుప్రీంకోర్టు
- సంక్షేమ పథకాలు అమలుకు బడుగుల సంఖ్య తెలియాల్సిందేనని వ్యాఖ్య
- ఈ అంశంలో న్యాయస్థానం జోక్యం చేసుకునే అవసరం లేమన్న ధర్మాసనం
- 2027 జనగణన నిర్వహణ కోసం కేంద్ర ప్రభుత్వం రూ.11,718 కోట్లు వెచ్చింపు

న్యూఢిల్లీ :
జనాభా లెక్కల్లో కులాల వివరాల సేకరణను మినహాయించాలని కోరుతూ దాఖలైన ప్రజాహిత వ్యాజ్యాన్ని (పిల్) సుప్రీంకోర్టు బుధవారం కొట్టివేసింది. ఇది విధానపరమైన అంశమని అందువల్ల జోక్యం చేసుకోలేమని స్పష్టం చేసింది. వెనుకబడిన వర్గాలకు సంక్షేమ పథకాలు అమలు చేయాలంటే వారి సంఖ్య ప్రభుత్వానికి తెలియాల్సిందేనని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఏజెన్సీలు కులగణన సమాచారాన్ని దుర్వినియోగం చేసే అవకాశం -మిగతా 2 లో

## నా శవంపై కాషాయ జెండా కప్పాల్సిందే

### ఫాల్తుగాళ్ల చేసే ప్రచారాన్ని పట్టించుకోను




- బీఆర్ఎస్ ఎంపీలతో కేంద్రం నడుస్తుందనుకుంటున్నారేమో
- బీఆర్ఎస్ గడీలు బద్దలు కొట్టాననే ఆక్రోశంతో కేటీఆర్
- నా కొడుకుపై ఆరోపణలు వస్తే నేను పోలీసులకు అప్పగించా
- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్

హైదరాబాద్ మే 20 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)
ఉరిశిక్ష వేసే ముందు మీ చివరి కోరిక ఏమిటని బీజేపీలో కమిట్ మెంట్ తో పనిచేసే ఏ కార్యకర్తను అడిగితే చెప్పేది ఒక్కటే "నేను చచ్చిపోయాక నా శవంపై కాషాయ జెండా కప్పాలని అడుగుతారు. నాది అదే చివరి కోరిక కూడా". అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. బండి సంజయ్ కొత్త పార్టీ పెడుతున్నారంటూ కొందరు ఫాల్తుగాళ్లు ప్రచారం చేస్తున్నారని, అట్లాంటి వాటికి స్పందించాల్సిన అవసరమే లేదని చెప్పారు. ఈరోజు కేంద్ర మంత్రి బండి సంజయ్ బీజేపీ రాష్ట్ర కార్యాలయానికి విచ్చేశారు. బండి సంజయ్ -మిగతా 2 లో



# అవినీతిపై.. ఉక్కుపాదం

**-వెయ్యి లంచానికి.. లక్ష రివార్డ్!**
**-తమిళనాడు సీఎం విజయ్ సంచలన పథకం**
**-ప్రభుత్వ ఉద్యోగులలో అవినీతి అంతానికి కొత్త నిర్ణయం**
**-రూ. వెయ్యి లంచం తీసుకున్నట్లు ఆధారాలు చూపితే లక్ష రివార్డ్**
**-ప్రజలకు బంపర్ ఆఫర్ ప్రకటించిన దళపతి**
**-పదింటికే ఉద్యోగులు సచివాలయానికి రావాలని నోటీస్**



**న్యూఢిల్లీ :**
హామీలు నెరవేర్చే దిశగా..
ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చే దిశగా టీవీకే ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ప్రచార సమయంలోనే తాము అధికారంలోకి వస్తే ఆధార్ కార్డు తరహాలో తమిళనాడు పౌరసత్వ కార్డును జారీ చేస్తామని ప్రకటించింది. ప్రతి కుటుంబం సమగ్ర సమాచారంతో కూడిన ఈ కార్డు ద్వారా, పౌరులు ఎలాంటి దరఖాస్తులు చేసుకోకుండా లంచాలు ఇవ్వాల్సిన అవసరం లేకుండా పుట్టినప్పటి నుంచే ప్రభుత్వ పథకాల ప్రయోజనాలన్నీ నేరుగా వారి ఇంటి వద్దకే శాస్త్రీయ పద్ధతిలో అందుతాయని హామీ ఇచ్చారు. ప్రస్తుతం 108 సీట్లతో సొంతంగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన విజయ్, అధికారంలోకి రాగానే ఇచ్చిన మాట ప్రకారం క్షేత్రస్థాయిలో సమూల మార్పులకు శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగానే మంత్రి అథవ్ అర్జున తొలిసారిగా ఉన్నతాధికారులతో ప్రత్యేక సమీక్ష నిర్వహించి, పరిపాలనా పారదర్శకతను పెంచే చర్యలపై చర్చించారు.

## మెడికల్ షాప్‌ల బంద్ సక్సెస్!

మొదటి తరువాయి

చేసినట్టు సంస్థ అధ్యక్షుడు జేఎస్ షిండే, ప్రధాన కార్యదర్శి రాజీవ్ సింఘాల్ పేర్కొన్నారు. తమ సమస్యలకు సంబంధించి డివిజనల్ కమిషనర్లు, జిల్లా కలెక్టర్లు, ఇతర అధికారుల ద్వారా ప్రధానికి వినతిపత్రం సమర్పించినట్టు చెప్పారు. ఎలాంటి నియంత్రణ, ప్రిస్క్రిప్షన్‌లు లేకుండా అక్రమంగా ఆన్‌లైన్‌లో భారీ డిస్కౌంట్‌లతో ఔషధాలు విక్రయిస్తుండటంతో దేశ వ్యాప్తంగా ఉన్న లక్షలాది మంది లైసెన్స్‌డ్ కెమిస్టులు, డ్రగ్గిస్టులకు తీవ్ర నష్టం ఏర్పడుతున్నదని చెప్పారు.

## నేటి నుంచి సరస్వతీ పుష్కరాలు

మొదటి తరువాయి

ఎండలు ఎక్కువగా ఉన్నందున భక్తులు ఆరోగ్యం కాపాడుకునేందుకు తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు. పుష్కరాలు ఆధ్యాత్మిక వాతావరణంలో ప్రశాంతంగా జరగాలని సీఎం రేవంత్ రెడ్డి ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రజలందరికీ పుష్కర శుభాకాంక్షలు తెలిపారు. మే 21వ తేదీ ఉదయం 5:43 గంటలకు తొలి పుష్కర స్నానంతో సరస్వతీ అంత్య పుష్కరాలు ప్రారంభంకానున్నాయి. తొలి పుష్కర స్నానం కంచి స్వామి విజయేంద్ర సరస్వతి చేయనుండగా, రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా చేతుల మీదుగా కార్యక్రమం ప్రారంభం కానుంది. 12 రోజుల పాటు కొనసాగే ఈ పుష్కరాలకు సుమారు 30 నుంచి 40 లక్షల మంది భక్తులు వచ్చే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఇందుకోసం ప్రభుత్వం రూ. 30.63 కోట్లతో భారీ ఏర్పాట్లు చేపట్టింది.

భద్రతకు కట్టుదిట్టమైన చర్యలు
పుష్కర ప్రాంతంలో భద్రత కోసం 200 సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. 100 మంది గజ ఈతగాళ్లను నియమించడంతో పాటు ఎన్డీఆర్ఎఫ్ బృందాలు, సేఫ్టీ బోట్లను మోహరించారు. పుష్కరాల సందర్భంగా ప్రతిరోజూ హోమాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ప్రత్యేక హారతి, తెప్పోత్సవాలకు కూడా భారీ ఏర్పాట్లు చేశారు. అదనంగా రూ. 1.20 కోట్లతో ప్రత్యేక మ్యూజియం ఏర్పాటు చేయగా, నాగేంద్రస్వామి ఆలయ పునర్నిర్మాణ పనులు పూర్తి చేశారు. మీడియా సెంటర్ను కూడా ప్రభుత్వం ఏర్పాటు చేసింది.

భక్తుల కోసం ప్రత్యేక సదుపాయాలు
- 23 ప్రాంతాల్లో భారీ పార్కింగ్ సదుపాయాలు
-245 ఎకరాల్లో 1.70 లక్షల వాహనాల పార్కింగ్ ఏర్పాట్లు
- 90 షటిల్ బస్సులతో రవాణా సదుపాయం
- ఘాట్ల వద్ద చలువ పందిళ్లు, కాయిర్ మ్యాట్లు అందుబాటులో
-తాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు
- 500 ప్రత్యేక టాయిలెట్లు ఏర్పాటు
-300 మంది వైద్య సిబ్బందితో మెడికల్ క్యాంపులు
-అన్ని ప్రధాన ప్రాంతాల్లో అంబులెన్సులు సిద్ధం

## సూర్యాస్త్ర ప్రయోగం సక్సెస్

మొదటి తరువాయి


లక్ష్యానికి గురిచూసి..
ఈ ప్రయోగంలో రెండు వెర్షన్లను పరీక్షించగా అత్యుత్తమ ఫలితాలు వచ్చాయి. 150 కిలోమీటర్ల రేంజ్ రాకెట్ నిర్దేశిత లక్ష్యానికి 1.5 మీటర్ల దూరంలో, 300 కిలోమీటర్ల రేంజ్ రాకెట్ లక్ష్యానికి కేవలం 2 మీటర్ల దూరంలో తాకి అద్భుత కచ్చితత్వాన్ని నమోదు చేశాయి. ఈ అమోఘమైన సామర్థ్యంతో ఈ రాకెట్ వ్యవస్థలను భారత సైన్యం కోసం కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది.

శత్రు స్థావరాలే టార్గెట్
సాంప్రదాయ ఫిరంగి గుండ్లలా కాకుండా అత్యాధునిక సాంకేతికతతో పనిచేసే ఈ గైడెడ్ రాకెట్లు శత్రువుల కమాండ్ సెంటర్లు, రాడార్ సైట్లు, రవాణా సదుపాయాలను ధ్వంసం చేయడానికి ఉపయోగపడతాయి. 150 కి.మీ రాకెట్‌ను ఆర్మీ నేరుగా యుద్ధరంగంలో మోహరించవచ్చు. మరింత శక్తివంతమైన 300 కి.మీ రాకెట్ శత్రు భూభాగంలోని లోతట్టు వ్యూహాత్మక స్థావరాలను తుత్తునియలు చేయగలదు.

ఆర్థిక వ్యవస్థకూ ఊతం
దేశీయ ప్రైవేట్ సంస్థలు రాకెట్లు, డ్రోన్ల తయారీలోకి రావడం వల్ల రక్షణ రంగంలో విదేశీ దిగుమతుల భారం తగ్గుతుంది. ఇది సైన్యాన్ని స్వయంసమృద్ధం చేయడమే కాకుండా, దేశ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి ఎంతగానో దోహదపడనుంది.

## జమిలి ఎన్నికలతో రూ.7 లక్షల కోట్ల ఆదా

మొదటి తరువాయి



గాంధీనగర్, మే 20
లోక్‌సభ, అసెంబ్లీలు, స్థానిక సంస్థల ఎన్నికలను ఏకకాలంలో నిర్వహించడం వల్ల దాదాపు రూ.7 లక్షల కోట్లు ఆదా అవుతాయని, పాలనా సామర్థ్యంమెరుగుపడడంతోపాటు దేశ జీడీపీ వృద్ధి 1.6 శాతం వరకు పెరుగుతుందని జమిలి ఎన్నికలపై ఏర్పాటైన సంయుక్త పార్లమెంటరీ కమిటీ (జేపీసీ) తెలిపింది. గుజరాత్‌లోని గాంధీనగర్‌లో విలేకరుల సమావేశంలో జేపీసీ చైర్‌పర్సన్, లోక్‌సభ ఎంపీ పీపీ చౌదరి మాట్లాడుతూ ఏకకాల ఎన్నికల ప్రతిపాదనను అధ్యయనం చేసేందుకు మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలో 8 మంది సభ్యుల కమిటీని ప్రధాని నరేంద్ర మోదీ నియమించారని తెలిపారు.

# ఇన్వెస్ట్ తెలంగాణ


మొదటి తరువాయి



పరిశ్రమల ఏర్పాటుపై బుధవారం నాడిక్కడి మర్రిచెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థలోని బోధి పెవిలియన్‌లో సమీక్ష? సమావేశం నిర్వహించారు. పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి , తెలంగాణ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ (టీజీఐఐసీ) వైస్ చైర్మెన్ శశాంక్, పరిశ్రమల శాఖ కమిషనర్ నిఖిల్ చక్రవర్తి, ఐటీ శాఖ జాయింట్ సెక్రటరీ అనుదీప్ దురిశెట్టి ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ జూన్ లో ఫ్యూచర్ సిటీ ఇండ్రస్టియల్ పార్క్ లో పరిశ్రమల ఏర్పాటు కు శంకుస్థాపన జరిగేలా చూడాలని చెప్పారు. భూ కేటాయింపు జరిగిన వెంటనే పరిశ్రమలు నిర్మాణం మొదలు పెట్టేలా నిబంధన విధించాలని సూచించారు. నెట్ జీరో సిటీ తరహా లోనే డిజైన్లు ఉండాలనీ, అంతర్జాతీయ స్థాయిలో మౌలిక వసతుల కల్పన ఉండాలని చెప్పారు. దీనిలో ఎలాంటి రాజీ పడొద్దని అధికారుల్ని హెచ్చరించారు. దీనికోసం అవసరమైతే అంతర్జాతీయ స్థాయి నగరాలను అధ్యయనం చేయాలన్నారు. ఫ్యూచర్ సిటీలోకి అంతర్జాతీయ స్థాయి సంస్థలను తీసుకురావాలనీ, దీనికోసం పరిశ్రమల శాఖ ఉన్నతాధికారులు ప్రత్యేక చొరవ చూపాలని చెప్పారు. అయితే ఫ్యూచర్‌సిటీలో తొలుత ట్రంక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అభివృద్ధి చేయాలనీ, ఆ తర్వాతే భూ కేటాయింపులు చేయాలని సూచించారు. 1,500 ఎకరాల్లో డేటా సిటీ ఏర్పాటు చేయాలనీ, వాటి నీటి అవసరాలకోసం సివరేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్లను (ఎస్టీపీ)లు వినియోగించు కోవాలని చెప్పారు. కేంద్రం ప్రకటించిన హెల్త్ క్లస్టర్ ను ఫ్యూచర్ సిటీ కి వచ్చేలా చర్య లు తీసుకోవాలనీ, దీనికోసం అవసరమైతే ప్రధాని మోడీని కలిసి హెల్త్ క్లస్టర్ కోసం ప్రత్యేక విజ్ఞప్తి చేద్దామని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఫ్యూచర్ సిటీలోనే ప్రజా ప్రతినిధులు, సివిల్ సర్వీస్ అధికారులు, జర్నలిస్టులకు 500 ఎకరాలు కేటాయించాలని ఆదేశించారు. అలాగే గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లు (జీసీసీ), డేటా సెంటర్ల కోసం కరీంనగర్, వరంగల్, విజయవాడ రోడ్ల సమీపంలోని ప్రభుత్వ భూముల్ని గుర్తించాలని ఆదేశించారు. ఈ కేంద్రాలు సాధ్యమైనం తగా ద్వితీయ శ్రేణి నగరాలల్లో ఏర్పాటయ్యేలా విధాన రూపకల్పన చేయాలని చెప్పారు. అలాగే అన్ని ప్రభుత్వ కార్యాలయాలు మూడు నెలల్లో టీ ఫైబర్ కు కనెక్ట్ కావాల్సిందేననీ, దీనిలో ఎవరికీ ఎలాంటి మినహాయింపులు ఉండబోవని స్పష్టంచేశారు. హైదరాబాద్ పురోగతిని మార్చే బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్ట్ కోసం భూ సేకరణ ప్రారంభించాలని ఆదేశించారు. అంతకుముందు పరిశ్రమల శాఖ అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా రాష్ట్రంలో పారిశ్రామిక పురోగతి, ఫ్యూచర్ సిటీ ప్రాధాన్యతలను వివరించారు.

# నా శవంపై కాషాయ జెండా కప్పాల్సిందే

మొదటి తరువాయి



వస్తున్నారని సమాచారం అందుకున్న కార్యకర్తలు భారీ ఎత్తున పార్టీ కార్యాలయానికి తరలివచ్చారు. బీజేపీ జిందాబాద్, మోదీ జిందాబాద్, బండి సంజయ్ జిందాబాద్, రామచంద్రరావు నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు. సంజయ్ ఆప్ సంఘుర్ష్ కరో... హమ్ తుమ్హారే సాత్ హై అంటూ నినాదించారు. అనంతరం బండి సంజయ్ ను కలిసి సంఘీభావం ప్రకటిస్తూ పెద్ద ఎత్తున సెల్ఫీలు దిగేందుకు పోటీ పడ్డారు. దాదాపు 2 గంటలపాటు పార్టీ కార్యకర్తలతో గడిపిన బండి సంజయ్ అనంతరం బీజేపీ ఎమ్మెల్సీ రాకేశ్ రెడ్డి, ఎమ్మెల్సీ అంజిరెడ్డి, బీజేపీ సీనియర్ నేతలు డాక్టర్ మనోహర్ రెడ్డి, ముఖ్య అధికార ప్రతినిధి ఎన్వీ సుభాష్ తదితరులతో కలిసి మీడియా అడిగిన ప్రశ్నలకు బదులిచ్చారు. మీరు కొత్త పార్టీ పెట్టబోతున్నారని కూడా వార్తలొస్తున్నాయి కదా అడిగిన ప్రశ్నకు జవాబిస్తూ బండి సంజయ్ అంటే ఏమిటో మీకు తెలుసు. రాష్ట్ర ప్రజలకు తెలుసు. కార్యకర్తలందరికీ తెలుసు. ఫాల్తుగాళ్లు చేసే ప్రచారానికి స్పందించాల్సిన అవసరమే లేదు. బీజేపీ అంతర్గత శిక్షణా శిబిరాల్లో ఎంతో మంది కార్యకర్తలను తయారు చేసిన వ్యక్తులం మేము. ఎవరికైనా ఉరి తీయబోయే ముందు చివరి కోరిక అడుగుతారు. బీజేపీలో కమిట్ మెంట్ ఉన్న కార్యకర్తలను ఇదే విషయాన్ని అడిగితే చెప్పేది ఒక్కటే “నేను చచ్చిపోయాక నా శవంపై కాషాయ జెండా కప్పాలని అడుగుతారు. నాది అదే చివరి కోరిక కూడా అని అన్నారు. మిమ్మల్ని కేబినెట్ నుండి బర్తరఫ్ చేయబోతున్నారని కొన్ని టీవీలు, డిజిటల్ మీడియాలో వార్తలొస్తున్నాయి కదా అన్న ప్రశ్నకు జవాబు ఇస్తూ తెలంగాణలో బీఆర్ఎస్ కు 17 ఎంపీ సీట్లున్నాయి కదా? ఆయన భాగస్వామ్యంతోనే కేంద్రంలోని ఎన్డీఏ నడుస్తోంది కదా? బహుశా నన్ను బర్త్ రఫ్ చేయాలనే నిర్ణయం కేసీఆర్, ఆయన కొడుకే తీసుకుంటుట్లున్నారు. ఇంకా ఏమో చేయబోతున్నారే వాళ్లనే అడగండి(కేఆర్, కేటీఆర్ లను ఎద్దేవా చేస్తూ వేసిన సెటైర్) వేశారు. మిమ్మల్ని త్వరలోనే అరెస్ట్ చేయబోతున్నారనే వార్తలు కూడా వస్తున్నాయి కదా అనే ప్రశ్నకు జవాబు ఇస్తూ కేసీఆర్ కొడుకు విసిరే చిల్లర మెతుకులకు ఆశపడి ఒకట్రెండు ఛానళ్లు ఇట్లాంటి కథలను ప్రసారం చేస్తున్నాయి. అది చూసి కేసీఆర్ కొడుకు రాక్షసానందం పొందుతున్నాడు. వాళ్ల దృష్టితో చూస్తే నన్ను అరెస్ట్ చేయాల్సిందేమో. ఎందుకంటే... 10 ఏళ్ల బీఆర్ఎస్ గడీల పాలనను బద్దలు కొట్టినం కదా? పదేళ్ల కేసీఆర్ కుటుంబ అవినీతి అరాచక పాలనను బొందపెట్టినం కదా? అధికారం పోయిందనే కోపం వాళ్లుంటుంది కదా? అందుకే నన్ను అరెస్ట్ చేయించాలని చూస్తున్నారేమో అని అన్నారు. బండి భగీరథ్ విషయంలో మీరు అధికారాన్ని అడ్డుపెట్టుకుని అరెస్ట్ కాకుండా జాప్యం చేశారనే ఆరోపణలున్నాయి కదా అనే ప్రశ్నకు జవాబు ఇస్తూ కోర్టు పరిధిలో ఉంది. కానీ ఒక్క విషయం గుర్తుంచుకోండి. కన్న కొడుకును ఒక తండ్రి నేరుగా పోలీసులకు అప్పగించిన సందర్భం ఉందా? కానీ నేను విచారణ జరపాలని పోలీసులు కోరితే... నేనే మా అబ్బాయిని పోలీసు విచారణ కోసం అప్పగించా. నేను ప్రజల మధ్య ఉన్నాను కాబట్టే, ప్రజలు బీజేపీతో ఉన్నారు కాబట్టే నన్ను, నా పార్టీని బదనాం చేసేందుకు కేసీఆర్ కొడుకు సోషల్ మీడియాలో ఫేక్ మీడియా ఫ్యాక్టరీ ద్వారా నాపైన ఇట్లాంటి విష ప్రచారం చేయిస్తున్నాడు. ఎన్ని వండి వార్చినా జనం బీజేపీతోనే ఉన్నారు. ఫేక్ వార్తలను, ఫేక్ స్టోరీలను చూసి జనం నవ్వుకుంటున్నారు.

# జనగణనలోనే కులగణన

మొదటి తరువాయి


ఉందని సర్వోన్నత న్యాయస్థానంలో ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలైంది. దీనిపై విచారణ చేపట్టిన సీజేఐ జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జయమాల్య బాగ్చీ, జస్టిస్ విపు పంచోలీతో కూడిన ధర్మాసనం పిల్ ను కొట్టివేసింది. జనగణన కులాల ఆధారంగా జరగాలా వద్దా అన్నది పూర్తిగా ప్రభుత్వ విధాన నిర్ణయమని ఈ సందర్భంగా ధర్మాసనం పేర్కొంది. సంక్షేమ చర్యల కోసం ఎంత మంది వెనుకబడిన వర్గాల్లో ఉన్నారో ప్రభుత్వం తెలుసుకోవాలని తెలిపింది. ఈ అంశంలో న్యాయస్థానం జోక్యం చేసుకునే అవసరం లేదని ధర్మాసనం స్పష్టం చేసింది. ఇది పూర్తిగా విధానపరమైన అంశమని, జోక్యం చేసుకునే కారణం కనిపించడం లేదంటూ చెప్పింది. 2027 జనగణనలో కులగణన తప్పనిసరిగా ఉండాలా వద్దా అన్నది కోర్టు నిర్ణయించే అంశం కాదని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ పేర్కొన్నారు. వెనుకబడిన వర్గాల నిర్మాణం, వారి సంఖ్య వంటి అంశాలను అంచనా వేయడానికి ప్రభుత్వానికి ఈ సమాచారం అవసరం కావచ్చని ధర్మాసనం అభిప్రాయ పడింది. ఈ అంశం పూర్తిగా ప్రభుత్వ విధాన పరమైనదని, ప్రస్తుత పరిస్థితుల్లో న్యాయ సమీక్ష పరిధిలోకి రాదని పేర్కొంటూ ధర్మాసనం ఈ పిటిషన్ ను తిరస్కరించింది.

**పిటిషనర్ వాదన ఇదే :** ఈ పిల్ ను సుధాకర్ గుమ్మల అనే వ్యక్తి దాఖలు చేశారు. కుల ఆధారిత డేటా సేకరణను రాజకీయ నాయకులు, కార్పొరేట్ సంస్థలు దుర్వినియోగం చేసే ప్రమాదం ఉందని ఆయన వాదించారు. ఇంత భారీ స్థాయిలో కుల డేటా సేకరణకు సరైన కారణం లేదని కోర్టుకు తెలిపారు.

**తొలిసారిగా డిజిటల్ గణన :** మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చాక జరుగుతున్న 16 వ జనగణన ఇది. 2027 జనగణన నిర్వహణ కోసం కేంద్ర ప్రభుత్వం రూ. 11,718 కోట్లను వెచ్చించనుంది. ఈసారి జనగణనలో భాగంగానే కులగణన కూడా చేయనున్నారు. దీన్ని రెండు దశల్లో నిర్వహించనున్నారు. తొలి దశలో ఈ ఏడాది ఏప్రిల్ నుంచి సెప్టెంబరు వరకు విడతలవారీగా అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో (యూటీలు) గృహ గణన జరుగుతుంది. రాష్ట్రాలు, యూటీలు తమ సౌలభ్యాన్ని బట్టి గరిష్ఠంగా 30 రోజులు కూడా ఈ ప్రక్రియను నిర్వహించుకోవచ్చు. 33 ప్రశ్నల ఆధారంగా వివరాలు నమోదు చేస్తారు. రెండో విడతలో పూర్తిగా జనాభా లెక్కల సేకరణ చేపట్టనున్నారు. ఇది 2027 ఫిబ్రవరి నుంచి మార్చి 1 వరకు జరుగుతుంది. అయితే మంచుతో కూడిన లద్దాఖ్, జమ్ముకశ్మీర్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్ రాష్ట్రాల్లోని ప్రతికూల వాతావరణ ప్రాంతాల్లో 2026 సెప్టెంబర్ నుంచి అక్టోబర్ 1 వరకు జనగణన చేపట్టనున్నారు. అయితే ఈసారి జనగణనతో పాటే తొలిసారిగా కులగణన కూడా నిర్వహిస్తామని ప్రభుత్వం తెలిపింది.

# మెలోనికి మెలోడీ..

మొదటి తరువాయి




ఆర్థిక సంక్షోభంలో టాఫీలు పంచుతున్నారు..
దేశంలోని సామాన్య పౌరుడు ఎదుర్కొంటున్న కఠిన ఆర్థిక వాస్తవాలను మోదీ ప్రభుత్వం విస్మరిస్తున్నదని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ విమర్శించారు. ‘మన తలపైన ఆర్థిక తుఫాన్ ముంచుకు వస్తుంటే మోదీ మాత్రం ఇటలీలో టాఫీలు పంచుతున్నారు. రైతులు, యువత, శ్రామికులు ఆర్థిక కష్టాలతో రోదిస్తున్నారు. ప్రధాని మాత్రం నవ్వుతూ రీల్స్ చేస్తుంటే బీజేపీ సభ్యులు చప్పట్లు కొడుతున్నారు. ఇది నాటకీయ జిమ్మిక్కు’ అని విమర్శించారు.

## ఆసిఫాబాద్ లో ఇందిరమ్మ పండుగకు రాష్ట్ర ముఖ్యమంత్రి రాక

మొదటి తరువాయి

రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తుందని తెలిపారు. నిరుపేదలకు గూడు కల్పించే ఉద్దేశంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో అనేక మంది లబ్ధిదారులకు ఇండ్లు కేటాయించడం జరిగిందని, ప్రజలు సంతోషంగా ఉన్నారని తెలిపారు. జూన్ 2వ తేదీ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ఇందిరమ్మ నిర్మాణం పండుగ ప్రారంభమవుతుందని, ఈ కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పాల్గొననున్నారని తెలిపారు. ఈ క్రమంలో ముఖ్యమంత్రి జిల్లాలోని 3 గ్రామాలను పరిశీలిస్తారని తెలిపారు. జిల్లాలోని కొకారి గ్రామంలో గిరిజన బిడ్డలకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు నిర్మించిందని, ఆదివాసీల ఇండ్ల కష్టాలు తొలగించిందని తెలిపారు. ప్రభుత్వం మహిళలకు మొదటి ప్రాధాన్యత ఇస్తూ మహాలక్ష్మి, గృహజ్యోతి, రేషన్ కార్డులు, ఇందిరా మహిళా శక్తి, రాజీవ్ ఆరోగ్యశ్రీ వంటి అనేక పథకాలను ప్రవేశపెట్టి మహిళను ఇంటి పెద్దగా గుర్తించి సంక్షేమ ఫలాలను అందిస్తుందని తెలిపారు. విద్య, వైద్య రంగాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందని, విద్య సంస్థలను బలోపేతం చేస్తూ అన్ని ప్రభుత్వ పాఠశాలలలో సకల సదుపాయాలతో కూడిన నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని తెలిపారు. వైద్య రంగాన్ని మరింత పటిష్టం చేస్తూ ప్రజలకు అందుబాటులో స్థానికంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఏర్పాటు చేసి వైద్య సేవలు అందించడంతో పాటు, మరింత వేగవంతమైన, మెరుగైన సేవలు అందించేందుకు ప్రభుత్వ వైద్య కళాశాల, నర్సింగ్ కళాశాలల ద్వారా వైద్యులు, సిబ్బంది సంఖ్యను పెంపొందించి ప్రజలకు మరింత చేరువలో వైద్యాన్ని ఉంచడం జరుగుతుందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం 2వ విడతలో అర్హులైన ప్రతి నిరుపేదకు ఇండ్లు మంజూరు చేస్తామని, ప్రజలు ఆందోళన చెందవలసిన అవసరం లేదని తెలిపారు. అనంతరం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో 2026-28 సంవత్సరానికి గాను ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా అర్హులైన పాత్రికేయులకు అక్రిడిటేషన్ కార్డులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# నేటి రాశి ఫలితాలు





**మేషరాశి**
అనవసర ప్రయాణాలు నేత్ర ఉదర అనారోగ్య సమస్యలు బాధిస్తాయి. వృత్తి వ్యాపారాలలో శ్రమాధిక్యత పెరుగుతుంది. చేపట్టిన పనులలో అవరోధాలు కలుగుతాయి. మిత్రులతో ఊహించని కలహాలు కలుగుతాయి. వ్యాపారాలు, ఉద్యోగాలు నిదానంగా సాగుతాయి. పూజ నామ శరణ శుభకరం

**వృషభరాశి**
కుటుంబముతో శుభకార్యాలకుహాజరవుతారు. సంఘంలో ప్రముఖుల ఆదరణ పెరుగుతుంది. చిన్ననాటి మిత్రుల కలయిక ఆనందం కలిగిస్తుంది. సమాజంలో పలుకుబడి పెరుగుతుంది. చేపట్టిన పనుల్లో విజయం సాధిస్తారు. నూతన వాహన యోగం ఉన్నది. ఉద్యోగాలలో పురోగతి సాధిస్తారు. వరాహమూర్తి నామస్మరణ శుభకరం

**మిధునరాశి**
కొత్త ఋణాలు చేస్తారు. బంధుమిత్రులతో కొన్ని వ్యవహారాలలో విభేదాలు కలుగుతాయి. ఆరోగ్య సమస్యలు చికాకు పరుస్తాయి. కొన్ని పనులు మధ్యలో వాయిదాపడతాయి. ఆకస్మిక ప్రయాణ సూచనలు ఉన్నవి. వ్యాపార విస్తరణ ప్రయత్నాలు వాయిదా పడతాయి. ఉద్యోగాలలో అధికారుల నుంచి ఒత్తిడి పెరుగుతుంది. పితృదేవతల స్మరణ శుభకరం

**కర్కాటకరాశి**
ఆత్మీయుల అరుదైన ఆహ్వానాలు అందుకుంటారు. ఆర్థికంగా కొంత మెరుగైన పరిస్థితులు ఉంటాయి. చేపట్టిన పనులలో అనుకూల వాతావరణం ఉంటుంది. ప్రయాణాలలో నూతన వ్యక్తుల పరిచయాలు కలుగుతాయి. దైవ సేవా కార్యక్రమాలలో పాల్గొంటారు. ఉద్యోగాలలో నూతన ప్రోత్సాహకాలు అందుకుంటారు. శ్రీ కాలభైరవ నామస్మరణ శుభకరం

**సింహరాశి**
కొత్త పరిచయాలు లాభసాటిగా సాగుతాయి. సంఘంలో గౌరవ మర్యాదలు పెరుగుతాయి. విలువైన గృహోపకరణాలు కొనుగోలు చేస్తారు. ఇంటాబయట అనుకూల వాతావరణం ఉంటుంది. చిన్ననాటి మిత్రులతో విందు వినోద కార్యక్రమాలలో పాల్గొంటారు. వ్యాపార ఉద్యోగాలలో సంతృప్తికర వాతావరణం ఉంటుంది. శ్రీ కాశీ విశ్వనాథం నామస్మరణ శుభకరం

**కన్యరాశి**
ఆర్థిక ఇబ్బందుల వలన నూతన ఋణ ప్రయత్నాలు చేస్తారు. ఆకస్మిక ప్రయాణ సూచనలు ఉన్నవి. మిత్రులతో కొన్ని వ్యవహారాలలో మాటపట్టింపులు కలుగుతాయి. చేపట్టిన పనుల్లో జాప్యం కలుగుతుంది. గృహ విషయమై ఆలోచనలు స్థిరంగా ఉండవు. స్వల్ప అనారోగ్య సూచనలు ఉన్నవి. ఉద్యోగాలు సామాన్యంగా సాగుతాయి. దుర్గాదేవి నమస్మరణ శుభకరం

**తులరాశి**
అనవసర ప్రయాణాలు చేయవలసి వస్తుంది. బంధుమిత్రులతో పుణ్యక్షేత్రాలు సందర్శిస్తారు. కుటుంబ సమస్యలు చికాకు పరుస్తాయి. అనారోగ్య విషయంలో అశ్రద్ధ చేయడం మంచిది కాదు. ముఖ్యమైన వ్యవహారాలు ముందుకు సాగవు. వ్యాపారాలు కొంత నిదానంగా సాగుతాయి. ఉద్యోగమున పని ఒత్తిడి అధికమౌతుంది. సుబ్రహ్మణ్యస్వామి నామస్మరణ శుభకరం

**వృశ్చికరాశి**
ఆర్థిక పరిస్థితి ఆశాజనకంగా ఉంటాయి. చేపట్టిన పనులు సజావుగా సాగుతాయి. వృత్తి వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి. ఉద్యోగాలలో హోదాలు పెరుగుతాయి. నిరుద్యోగులకు శుభవార్తలు అందుతాయి. నూతన గృహ నిర్మాణ ప్రయత్నాలు వేగవంతం చేస్తారు. ఆప్తులు ఆగమనం ఆనందం కలిగిస్తుంది. సూర్యనారాయణ నామస్మరణ శుభకరం

**ధనస్సురాశి**
సంకల్పించిన పనులలో కార్యసిద్ధి కలుగుతుంది. వాహన కొనుగోలు ప్రయత్నాలు ఫలిస్తాయి. ఉద్యోగమున అధికారులతో చర్చలు సఫలం అవుతాయి. దూరపు బంధువుల కలయిక ఆనందం కలిగిస్తుంది. వ్యాపారాలలో నూతన పెట్టుబడులు అందుతాయి. నిరుద్యోగులకు శుభవార్తలు అందుతాయి. నవగ్రహాల నా మసమరణ శుభకరం

**మకరరాశి**
మీ వృత్తు లలో ఆలోచనలు నిలకడగా ఉండవు. ఇంటాబయట బాధ్యతలు పెరుగుతాయి. కుటుంబ పెద్దల ఆరోగ్యం విషయంలో మరింత అప్రమత్తంగా వ్యవహరించాలి. ముఖ్యమైన పనులు వాయిదా పడతాయి. వ్యాపారాలు కొంత మందగిస్తాయి. ఉద్యోగాలలో చికాకులు పెరుగుతాయి. శనీశ్వర నామస్మరణ శుభకరం

**కుంభరాశి**
కీలకమైన వ్యవహారాలు శ్రమతో కానీ పూర్తి కావు. కొన్నిపనులు వాయిదా వేస్తారు. ఆరోగ్య విషయంలో వైద్య సంప్రదింపులు చేయవలసి వస్తుంది. ఆర్థిక వ్యవహారాలు నిరాశ కలిగిస్తాయి. వృత్తి వ్యాపారాలు నిరుత్సాహపరుస్తాయి. ఉద్యోగులకు అదనపు బాధ్యతల వలన తగిన విశ్రాంతి ఉండదు. శనీశ్వర నామస్మరణ శుభకరం

**మీనరాశి**
విలువైన వస్త్రాభరణాలు కొనుగోలు చేస్తారు. దాయాదులతో భూవివాదాలు పరిష్కారమౌతాయి. సంఘంలో ఆదరణ పెరుగుతుంది. చేపట్టిన పనులలో యత్నకార్యసిద్ధి కలుగుతుంది. చిన్ననాటి మిత్రుల కలయిక ఆనందం కలిగిస్తుంది. దైవ సేవా కార్యక్రమాలలో పాల్గొంటారు. వ్యాపార, ఉద్యోగాలలో అంచనాలు అందుకుంటారు. ఇంటి దేవత నామస్మరణ శుభకరం



శ్రీ కాలభైరవ ఉపవాసకులు
డక్క జంబులయ్య (స్వామి)
9491163914

## మహిళల సంరక్షణ మా బాధ్యత







**నంద్యాల, మే 20 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
పాణ్యం ఆర్జీయం ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం మహిళల రక్షణపై ప్రత్యేక అవగాహన సదస్సు జరిగింది. జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్, ఐపీఎస్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థినులను ఉద్దేశించి మాట్లాడుతూ, “లక్ష్యాన్ని ముందే నిర్దేశించుకొని కష్టపడి సాధించిన విజయమే విలువైనది. మహిళలు ఒంటరిగా జనసంచారం లేని ప్రాంతాలకు వెళ్లకూడదు. శక్తి యాప్‌ను డౌన్లోడ్ చేసుకొని, ఆపదలో 112 నంబర్‌కు కాల్ చేస్తే తక్షణ సహాయం అందుతుంది” అని సూచించారు.అడిషనల్ ఎస్పీ ఎం. జావళి ఆల్ఫోన్స్, ఐపీఎస్ మాట్లాడుతూ, “ఆర్థిక స్వావలంబనే నిజమైన మహిళా సాధికారత. ఉన్నత ఆశయాలతో చదివి తమ కాళ్లపై తాము నిలబడాలి” అని పిలుపునిచ్చారు.మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ జయరాములు సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. పాణ్యం ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్ రెడ్డి విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది ఎదురైనా స్థానిక పోలీస్ స్టేషన్ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు, పోలీసులు, పెద్ద సంఖ్యలో విద్యార్థినులు పాల్గొన్నారు.

## సున్నిపెంటలో సీసీ రోడ్ల ప్రారంభం



**శ్రీశైలం, మే 20 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
సున్నిపెంటలో రూ.10 కోట్ల నిధులతో నిర్మించిన సీసీ రోడ్లను జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా, ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డిలు ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, “గ్రామ ప్రజల సౌకర్యార్థం మరిన్ని అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టి, సున్నిపెంటలో అన్ని మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యం” అని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

## వైశ్య డైరెక్టర్లకు ఘన సన్మానం



**కరీంనగర్, మే 20 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
అగ్రికల్చరల్ మార్కెట్ కమిటీలో వర్తక--వాణిజ్య వర్గం నుండి డైరెక్టర్లుగా నియామకం పొందిన శివానాథుని వెంకటేశం, పల్ల శివకుమార్లను వైశ్య సేవా కేంద్రం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.అధ్యక్షులు చిదుర సురేష్ మాట్లాడుతూ, “నియామకం పొందిన డైరెక్టర్లు మరింత సేవలు అందించాలని ఆశిస్తున్నాం. రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు” అని తెలిపారు.డైరెక్టర్లు మాట్లాడుతూ, “ఈ నియామకం మరింత బాధ్యతను పెంచింది. సేవలందించడానికి కృషి చేస్తాం” అని వైశ్య సేవా కేంద్రానికి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి పెద్ది విద్యాసాగర్, కోశాధికారి ముస్త్యాల రమేష్, ఎల్లగిరి రవి, ఎలగందుల మునిందర్, పల్లెర్ల శ్రీనివాస్, రామిడి శ్రీధర్, నలుమాచు చంద్రశేఖర్, కొమురవెల్లి వెంకటేశం, కైలాస నవీన్, కొండ రాంబాబు, పోకల లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## మంచినీటి ట్యాంక్ క్లీనింగ్ చేసిన ఉపసర్పంచ్



**ఆమనగల్లు, మే 20 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
ఆమనగల్లు మండలం మేడిగడ్డ తండా గ్రామపంచాయతీ పరిధిలోని చప్టా తండాలో ఉన్న మంచినీటి ట్యాంకును బుధవారం ఉదయం ఉపసర్పంచ్ విజయ్ రాథోడ్ పరిశీలించారు. గ్రామ ప్రజలకు పరిశుభ్రమైన తాగునీరు అందించాలనే ఉద్దేశంతో సిబ్బందితో కలిసి ట్యాంక్ ను శుభ్రపరిచే పనులు చేపట్టారు. నీటి నిల్వ ప్రాంతాల్లో పరిశుభ్రత పాటించాలని, ట్యాంక్ నిర్వహణను క్రమం తప్పకుండా చేయాలని సిబ్బందికి సూచించారు. గ్రామస్థులు ఈ చర్యను అభినందించారు.

## ఆంజనేయ స్వామి ఆలయ నిర్మాణానికి విరాళం




**వెల్దండ, మే 20 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
వెల్దండ మండల కేంద్రంలో నిర్మాణంలో ఉన్న శ్రీ ఆంజనేయ స్వామి ఆలయానికి బీఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు కానుగుల జోగయ్య కన్యాకుమారి రూ.1,01,116 విరాళాన్ని ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులకు అందజేశారు.ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధికి సహకరించాలని గ్రామ ప్రజలకు పిలుపునిచ్చారు.కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు చంద్రమోహన్ రెడ్డి, గుద్దేటి ప్రభాకర్, దామోదర్ రెడ్డి, శ్రీదేవి, సింహారెడ్డి, మాజీ ఎంపీటీసీ జ్యోతి నిరంజన్, వార్డు సభ్యులు జంగిలి సునీత, ఆనంద్, శేఖర్, పిల్లి దేవేందర్, యువ నాయకులు జంగిలి ప్రవీణ్, బిట్టి సైదులు, టైలర్ వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## రైతులు అధైర్య పడొద్దు

- మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ యాట గీత నర్సింహా



**ఆమనగల్లు, మే 20 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
రైతులు ఎవరూ అధైర్య పడొద్దని పండించిన ప్రతి గింజనూ కొనుగోలు చేస్తామని ఆమనగల్లు మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ యాట గీత నర్సింహా ముదిరాజ్ అన్నారు. తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలో సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని బుధవారం ఆమె సహకార సంఘ అధ్యక్షుడు గట్ల కేశవరెడ్డితో కలిసి పరిశీలించారు. ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలని సూచించారు. కొనుగోలు కేంద్రానికి అధికంగా మక్కలు వస్తుండడం, గోదాం చిన్నగా ఉండడంతో పెద్దది నిర్మించాలని రైతులు కోరారు. రైతులకు ఇబ్బందులు రాకుండా ఎప్పటికప్పుడు కొనుగోలు చేయాలనలన్నారు. మార్కెట్ యార్డ్ నుండి కాంటాలు, పడాలు అందించాలని సహకార సంఘం అధ్యక్షుడు వినిపించగా చైర్ పర్సన్ సానుకూలంగా స్పందించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు అంజయ్య గుప్తా, సి.వెంకట్ రెడ్డి, శ్యాంసుందర్ రెడ్డి, సెక్రటరీ శ్రీనివాస్ రెడ్డి, సిబ్బంది విజేందర్ రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

## కాదులూరులో రేణుక ఎల్లమ్మకు ఘనంగా బోనాలు

**మెదక్ మే 20 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
మెదక్ జిల్లా టేక్మల్ మండల్ కాదులూరు గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో రేణుక ఎల్లమ్మకు ఆటపాటలతో శివసత్తుల నృత్యాలు చేసుకుంటూ బోనాలు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో గౌడ సంఘం సభ్యులు మరియు గ్రామ పెద్దలు పాల్గొని అమ్మవారి కి మొక్కులు చెల్లించుకున్నారు ప్రతి ఒక్కరికీ అమ్మవారి ఆశీస్సులు ఉండాలని కోరుకుంటున్నా భక్తులు



# జ్యువెలరీ షోరూంలు, హోటళ్లలో ఆకస్మిక తనిఖీలు

**కరీంనగర్, మే 20 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
నగరంలో శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణలో భాగంగా కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం ఆధ్వర్యంలో బుధవారం పలు జ్యువెలరీ షోరూంలు, లాడ్జీలు, హోటళ్లలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో అడిషనల్ డీసీపీ వెంకటరమణ, ఏసీపీలు వెంకటస్వామి, వేణుగోపాల్, వాసాల సతీష్, ఇన్స్పెక్టర్ రాంచందర్ రావుతో పాటు స్థానిక పోలీసులు పాల్గొన్నారు. కమిషనర్ మాట్లాడుతూ జ్యువెలరీ షోరూంలలో అర్హత గల భద్రతా సిబ్బంది తప్పనిసరిగా ఉండాలని, ప్రవేశ ద్వారాల వద్ద డోర్ ఫ్రేమ్ మెటల్ డిటెక్టర్లు, హ్యాండ్ హెల్డ్ మెటల్ డిటెక్టర్లను వినియోగించాలని



సూచించారు. అత్యవసర సమయాల్లో అప్రమత్తం చేయడానికి ఎమర్జెన్సీ అలారమ్స్ ఏర్పాటు చేసి, వాటిని పోలీస్ వ్యవస్థతో అనుసంధానం చేయాలని ఆదేశించారు. హోటళ్లలో గదులు అద్దెకు ఇచ్చే సమయంలో కస్టమర్ల ఆధార్ లేదా ప్రభుత్వ గుర్తింపు కార్డులు తప్పనిసరిగా సేకరించాలని, ఇచ్చిన ఫోన్ నంబర్లను క్రాస్ చెక్ చేయాలని, అనుమానాస్పద వ్యక్తులపై వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. సీసీ కెమెరాలు నిరంతరం పనిచేయాలని, విజువల్స్ స్పష్టంగా ఉండేలా బ్యాకప్ సదుపాయాలు ఉండాలని కమిషనర్ స్పష్టం చేశారు. భద్రతా ప్రమాణాల్లో అలసత్వం వహిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. నగర భద్రతలో భాగస్వాములుగా వ్యాపార సంస్థలు పోలీస్ నిబంధనలకు లోబడి పనిచేయాలని కమిషనర్ గౌష్ ఆలం పిలుపునిచ్చారు.

# క్రీడా శాఖ సమక్షంలో యూత్ పార్లమెంట్ కార్యక్రమం

**సిద్ధిపేట, మే 20 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా సిద్ధిపేట ఇండోర్ స్టేడియంలో యువజన క్రీడా శాఖ ఆధ్వర్యంలో యూత్ పార్లమెంట్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా యువజన క్రీడా అధికారి, విద్యాధికారి ఎల్లంకి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పార్లమెంట్ సమావేశాల తరహాలో జీరో అవర్, ప్రశ్నోత్తర సమయం, బిల్లుల ప్రవేశపెట్టడం, ఓటింగ్ విధానం, వాదనలు--ప్రతివాదనలు వంటి అంశాలతో నిర్వహించిన ఈ కార్యక్రమం విద్యార్థులను ఉత్సాహపరిచింది. యువతీ యువకులు ప్రధానమంత్రి, ప్రతిపక్ష నాయకుడు, మంత్రుల పాత్రలు పోషిస్తూ సభను రంజింపజేశారు. శిరీష ప్రధానమంత్రిగా, రాజు ప్రతిపక్ష నాయకుడిగా, రసజ్ఞ, ఆనంది, హరికృష్ణ, నగేష్, చందన




మంత్రులుగా వ్యవహరించారు. ఫ్లోర్ లీడర్లుగా సౌమిత్, తన్వి, అఖిల, సాయి తదితరులు పాల్గొన్నారు. స్పీకర్‌గా సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడు ఎర్రన్నగారి రాంగోపాల్ రెడ్డి వ్యవహరించారు. దాదాపు 70 మంది విద్యార్థులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో పెయింటింగ్, డాన్స్ పోటీలు కూడా నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుల ఫోరం అధ్యక్షుడు మామిడి పూర్ణచందర్ రావు, ఉపాధ్యక్షుడు బండి సమ్మయ్య, గౌరవ సలహాదారు పబ్బతి శ్రీనాకర్ రెడ్డి, ఇంకేసాఫ్ అలీ, జ్యూరీ సభ్యులుగా బాలరాజు, మనోహర్, ఫిజికల్ డైరెక్టర్ ఉప్పలయ్య, స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అధ్యక్షురాలు సౌందర్య, ఉపాధ్యాయులు రాధారి నాగరాజు, సాదత్ అలీ, వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు. యువతీ యువకుల ప్రతిభను వెలికితీసిన యూత్ పార్లమెంట్ కార్యక్రమం విద్యార్థుల్లో ప్రజాస్వామ్య అవగాహన పెంపొందించింది.


## ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ క్యాంపు కార్యాలయంలో అభివృద్ధిపై సమీక్ష సమావేశం



**గోదావరిఖని, మే 20 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ క్యాంపు కార్యాలయంలో బుధవారం సింగరేణి, మున్సిపల్, పంచాయతీ రాజ్ మరియు ఇతర శాఖల ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి, ప్రజా సమస్యల త్వరిత పరిష్కారం, మౌలిక వసతుల మెరుగుదల లక్ష్యంగా జరిగిన ఈ సమావేశంలో తాగునీటి సరఫరా, రోడ్ల నిర్మాణం, పారిశుధ్య నిర్వహణ, డ్రైనేజీ సమస్యలు, విద్యుత్ సౌకర్యాలు వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు. ప్రజలకు అసౌకర్యం కలగకుండా సమస్యలను ప్రాధాన్యత ఆధారంగా వేగంగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. అభివృద్ధి పనుల్లో నాణ్యత, పారదర్శకత, సమయపాలన తప్పనిసరిగా ఉండాలని స్పష్టం చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు పూర్తిస్థాయిలో చేరేలా శాఖల మధ్య సమన్వయం అవసరమని సూచించారు. రామగుండం నియోజకవర్గాన్ని అభివృద్ధి, సౌకర్యాలు, పరిపాలనలో ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారం, సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా రామగుండం నియోజకవర్గంలో చర్యలు వేగవంతం అవుతున్నాయి.

## అక్రమ ఇసుక రవాణాపై కఠిన చర్యలు

**గన్నేరువరం, మే 20 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
చొక్కారావుపల్లి గ్రామ శివారులోని బిక్క వాగు నుండి ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న మూడు ట్రాక్టర్లను గన్నేరువరం పోలీసులు పట్టుకున్నారు. జీల మధు తండ్రి ఐలయ్య (గన్నేరువరం), దాసరి రాజేష్ తండ్రి సమ్మయ్య (హన్మాజీపల్లి), మంకాళి కృష్ణ తండ్రి మల్లయ్య (చొక్కారావుపల్లి)



గ్రామాలకు చెందిన వారు తమ ట్రాక్టర్లలో ఇసుకను నింపుకొని బెజ్జంకి మండలంలోని బేగంపేట గ్రామానికి తరలిస్తుండగా ముందస్తు సమాచారంతో పోలీసులు అడ్డుకున్నారు. ఎస్ఐ నరేందర్ మాట్లాడుతూ ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇసుకను తరలించడం చట్టవిరుద్ధమని, పట్టుబడిన ట్రాక్టర్లను స్టేషన్‌కు తరలించి కేసులు నమోదు చేశామని తెలిపారు. అక్రమ ఇసుక రవాణాపై పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటున్నారని గన్నేరువరం ఘటన మరోసారి స్పష్టం చేసింది.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ వెంకట రమణ



**కరీంనగర్ రూరల్, మే 20 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ వెంకట రమణ, పీఓ ఎంహెచ్ఎన్ డాక్టర్ సనా జవేరియాతో కలిసి కొత్తపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి అక్కడ అందుతున్న వైద్య సేవలను పరిశీలించారు. ఆసుపత్రిలో రోగులకు అందుతున్న సేవలు, రికార్డుల నిర్వహణ, హాజరు రిజిస్టర్, ఎన్‌సిడీ రిజిస్టర్, ఫార్మసీ స్టోర్, ఓపి రిజిస్టర్, సిబ్బంది పనితీరు వంటి అంశాలను పరిశీలించి పలు సూచనలు చేశారు. తరువాత విద్యానగర్ అర్బన్ హెల్త్ సెంటర్‌ను సందర్శించి హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని పరిశీలించారు. పద్నాలుగు సంవత్సరాలు నిండిన బాలికలందరూ తప్పనిసరిగా హెచ్‌పీవీ వ్యాక్సిన్ వేయించుకోవాలని సూచించారు. ఈ వ్యాక్సిన్ భవిష్యత్తులో గర్భాశయ క్యాన్సర్ నివారణకు సహాయపడుతుందని తెలిపారు. మహిళా సంఘ సభ్యులతో సమావేశమై ప్రభుత్వం అందిస్తున్న ఆరోగ్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని, గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లో ప్రజలు ఆరోగ్యంపై అవగాహన పెంపొందించుకుని సమయానికి వైద్య సేవలు పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నాజియా ఫాతిమా, డాక్టర్ సాహితీ, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు. ప్రజల ఆరోగ్య రక్షణకు సమయానుకూల వైద్య సేవలు, అవగాహన కార్యక్రమాలు అత్యంత అవసరమని డాక్టర్ వెంకట రమణ స్పష్టం చేశారు.

## పోగొట్టుకున్న సెల్‌ఫోన్ అందజేత

**కరీంనగర్ రూరల్, మే 20 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
చొప్పదండికి చెందిన వోల్లల శివకుమార్ తన ఓపో సెల్‌ఫోన్‌ను బొమ్మకల్ డివిజన్‌లోని ఎస్ఎఫ్ఎస్ ఫంక్షన్ హాల్ వద్ద పోగొట్టుకున్నారు. ఈ విషయమై ఆయన కరీంనగర్ రూరల్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు




చేశారు. పోలీసులు సి.ఇ.ఐ.ఆర్ టెక్నాలజీ సహాయంతో ఫోన్‌ను ట్రేస్ చేసి హుస్నాబాద్‌లో గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. అనంతరం ఇన్స్పెక్టర్ ఏ. నిరంజన్ రెడ్డి ఆ ఫోన్‌ను యజమాని వోల్లల శివకుమార్‌కు అందజేశారు. ఫోన్ ట్రేస్ చేయడంలో కృషి చేసిన టెక్ టీం సభ్యులు కానిస్టేబుల్ రాంసాయి, సుప్రియలను సిఐ నిరంజన్ రెడ్డి అభినందించారు. పోలీసుల వేగవంతమైన చర్యతో పోగొట్టుకున్న సెల్‌ఫోన్ యజమానికి తిరిగి చేరింది.


# కేంద్ర ప్రభుత్వంపై కాంగ్రెస్ శ్రేణుల నిరసన



**కరీంనగర్, మే 20 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలను నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం భారీ నిరసన కార్యక్రమం జరిగింది. అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి వెలిచాల రాజేందర్ రావు నేతృత్వంలో దాదాపు 300 మంది కార్యకర్తలు, నాయకులు ఆయన ఇంటి నుంచి వాహన శ్రేణిగా బయలుదేరి గీతా భవన్ చౌరస్తాలో నిరసన కార్యక్రమానికి చేరుకున్నారు. ఇందిరా చౌక్ నుంచి కలెక్టరేట్ వరకు నిర్వహించిన ర్యాలీలో ఎడ్ల బండి, రిక్షా ర్యాలీలు ఆకర్షణగా నిలిచాయి. మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నరసన్న, సీనియర్ నాయకులు, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, కౌన్సిలర్లు, సర్పంచులు, ఉపసర్పంచులు, మహిళా నాయకులు, డివిజన్ అధ్యక్షులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. నాయకులు మాట్లాడుతూ పెట్రోల్, డీజిల్ ధరలు పెంచి పేదల నడ్డి విరుస్తున్న కేంద్ర ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించారు. ఎన్నికల అనంతరం ధరలు పెంచడం దారుణమని, రాబోయే రోజుల్లో నిత్యావసర సరుకులు మరింత పెరిగే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. పెంచిన ధరలను వెంటనే తగ్గించాలని, తగ్గించే వరకు కాంగ్రెస్ పార్టీ పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వంపై కాంగ్రెస్ శ్రేణులు కదం తొక్కిన నిరసన కార్యక్రమం కరీంనగర్‌లో ఉత్సాహంగా సాగింది.

## ఎలిగేడులో మెడికల్ షాపుల బంద్

**ఎలిగేడు, మే 20 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
అఖిల భారత కెమిస్టులు, డ్రగిస్టుల పిలుపు మేరకు దేశవ్యాప్త మెడికల్ షాపుల బంద్‌లో భాగంగా ఎలిగేడు మండల కేంద్రంతో పాటు ధూళికట్ట, సుల్తానాపూర్, ముప్పిరి తోట గ్రామాల్లో మెడికల్ షాపులు బుధవారం మూతపడ్డాయి. ఈ సందర్భంగా మెడికల్ షాప్ యజమానులు మాట్లాడుతూ, "ఆన్‌లైన్ ద్వారా మందుల విక్రయం ప్రజారోగ్యానికి ప్రమాదకరం. ఇటువంటి అక్రమాలను అరికట్టి, మా న్యాయమైన సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి" అని విజ్ఞప్తి చేశారు.




ఎలిగేడు మండల కేంద్రంలో మూసి ఉన్న మెడికల్ స్టోర్

## ఆనందోత్సాహాలతో పూర్వ విద్యార్థుల సమ్మేళనం




**ఎలిగేడు, మే 20 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ఎలిగేడు మండలంలోని ధూళికట్ట గ్రామ జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో చదువుకున్న 2003--2004 ఎస్సెస్సీ బ్యాచ్ పూర్వ విద్యార్థులు బుధవారం వెలమ ఫంక్షన్ హాల్లో సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు అనాటి మధుర జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. చదువు నేర్పిన గురువులను ఘనంగా సన్మానించి సత్కరించారు. ఆనందోత్సాహాల మధ్య సాంస్కృతిక కార్యక్రమాలు కూడా నిర్వహించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు, అనాటి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పాత్రికేయుల సమావేశం విజయవంతం

**కరీంనగర్, మే 20 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ఉమ్మడి కరీంనగర్ జిల్లా నీలగిరి ఎక్స్‌ప్రెస్ ఆధ్వర్యంలో పాత్రికేయుల సమావేశం, శిక్షణ తరగతులు ఘనంగా



జరిగాయి. పత్రికా విలువలు, క్షేత్రస్థాయిలో వార్తల సేకరణ, డిజిటల్ జర్నలిజం మెలకువలపై శిక్షణ కొనసాగింది. ఈ కార్యక్రమానికి ఎడిటర్ కండె వెంకట్, జిల్లా ఇన్‌చార్జ్ దేవిశెట్టి నవీన్, తెలుగు భాష సాహిత్య సేవకుడు విజయ్ ప్రసాద్, కరీంనగర్ టౌన్ మరియు రూరల్ రిపోర్టర్లు తాటి పెల్లి సతీష్, అక్కెనపల్లి నాగరాజు, కాశవేణి రాకేష్, నిలిగొండ సురేష్, కొంపల్లి సాగర్, పెద్ది లక్ష్మణ్, వెంకటేష్, హరికృష్ణ, చంద్రశేఖర్, కుమార్, పెద్దపల్లి ఇన్‌చార్జ్ చంద్రమౌళి, టౌన్ రిపోర్టర్ షకీల్, పాలకుర్తి మండల ఇన్‌చార్జ్ సురేష్ పాల్గొన్నారు. ఎడిటర్ కండె వెంకట్ మాట్లాడుతూ పత్రికలు సమాజంలో కీలక పాత్ర పోషిస్తాయని, ఎల్లప్పుడూ అక్షర సత్యాన్ని ప్రజల ముందుకు తీసుకురావాలని పిలుపునిచ్చారు. జిల్లా ఇన్‌చార్జ్ దేవిశెట్టి నవీన్, రిపోర్టర్లు మాట్లాడుతూ నీలగిరి ఎక్స్‌ప్రెస్ వార్తా నెట్‌వర్క్‌ను మరింత బలోపేతం చేయడమే లక్ష్యమని తెలిపారు. పత్రికా విలువలు, డిజిటల్ జర్నలిజం పై అవగాహన కల్పించిన ఈ సమావేశం పాత్రికేయులకు మార్గదర్శకంగా నిలిచింది.

# కొత్త విద్యుత్ స్తంభాలు



**మర్రిగూడ, మే 20 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** లెంకలపల్లి గ్రామపంచాయతీ పరిధిలో ప్రభుత్వం మంజూరు చేసిన కొత్త విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేశారు. గ్రామ సర్పంచ్ అయితగోని పద్మ వెంకటయ్య గౌడ్ మాట్లాడుతూ, "గ్రామ అభివృద్ధి లక్ష్యంగా నిరంతరం కృషి చేస్తాను" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మేతరి శంకర్, వార్డు సభ్యుడు గుండెపూరి శ్రీను, లైన్‌మాన్ సూదిని వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# దళితుల హక్కులను కాలరాయడమే వైసీపీ లక్ష్యం



**నందికొట్కూరు, మే 20 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య మాట్లాడుతూ, "వైసీపీ పాలనలో దళితులపై విచ్చలవిడిగా దాడులు జరిగాయి. దళితుల హక్కులను కాలరాయడమే వారి లక్ష్యం" అని ఆరోపించారు. అల్లూరు గ్రామంలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాజీ ఎమ్మెల్సీ అనంతబాబు చేతిలో హత్యకు గురైన దళిత యువకుడు సుబ్రహ్మణ్యంను స్మరించారు. "కాకినాడలో సుబ్రహ్మణ్యాన్ని చంపి డోర్ డెలివరీ చేసిన సంఘటన బాధాకరం. కరోనా సమయంలో మాస్క్ అడిగినందుకు డాక్టర్ సుధాకర్‌ను చిత్రహింసలకు గురిచేశారు. గత ప్రభుత్వ హయాంలో 200 మందికి పైగా దళితులు హత్యకు గురయ్యారు. ఎస్సీ, ఎస్టీ నిధులను స్వప్రయోజనాలకు వాడుకున్నారు" అని ఆయన పేర్కొన్నారు. నందికొట్కూరు పట్టణంలో పది రోజుల్లో డివైడర్లు, లైట్లు ఏర్పాటు చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘం నాయకులు దేవసహాయం, మార్కెట్ యార్డ్ చైర్మన్ ప్రసాద్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ శ్రీనివాసులు, టీడీపీ మండల కన్వీనర్ మహేశ్వర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మెడికల్ షాప్ యజమానుల నిరసన ర్యాలీ ప్లకార్డులతో ప్రదర్శన




**నల్లగొండ,మే 20 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** ఆన్లైన్ ఫార్మసీల వల్ల నకిలీ ప్రిస్క్రిప్షన్లతో మందుల పంపిణీ జరుగుతోందని, భారీ డిస్కౌంట్లతో స్థానిక వ్యాపారులు నష్టపోతున్నారని కెమిస్టులు ఆందోళన వ్యక్తం చేశారు. వీటికి వ్యతిరేకంగా బుధవారం నల్గొండలో మెడికల్ బంద్ పాటించి, భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. నిరసన నేపథ్యంలో పట్టణంలో మెడికల్ షాపులన్నీ పూర్తిగా మూతపడ్డాయి. నిబంధనల ఉల్లంఘనలను అరికట్టాలని, స్థానిక వ్యాపారులను ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు.

# పోలీస్ నాకాబందీలో గంజాయి పట్టివేత



**మహబూబాబాద్, మే 20 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** జిల్లా ఎస్పీ డా. శబరీష్ ఆదేశాల మేరకు నిర్వహించిన ప్రత్యేక పోలీస్ నాకాబందీలో నెల్లికుదుర్ పోలీసులు గంజాయి అక్రమ రవాణా కేసులో విజయం సాధించారు. మంగళవారం రాత్రి ఎం.కే.ఆర్ గార్డెన్స్ సమీపంలో తనిఖీల సమయంలో అనుమానాస్పదంగా వెళ్తున్న కారులో 2.395 కిలోల ఎండు గంజాయి బయటపడింది. పోలీసులు కారు (TG-09-T-4658)తో పాటు గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. దీని మార్కెట్ విలువ రూ.1,19,750గా అంచనా వేశారు. నిందితులు ఏదుల రాజ్ కుమార్ గౌడ్, మాలేగోని అంజనేయులు, రామ్ గోని రాజేష్లను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. పరారీలో ఉన్న మరో ఇద్దరిని త్వరలోనే అరెస్ట్ చేస్తామని పోలీసులు తెలిపారు. ఈ కేసును ఛేదించిన కేసముద్రం సిఐ వై. సత్యనారాయణ, నెల్లికుదుర్ ఎస్ఐ సీహెచ్. రమేష్ బాబు మరియు సిబ్బందిని జిల్లా ఎస్పీ డా. శబరీష్, ఐపీఎస్, డిఎస్పీ ఎన్. తిరుపతి రావు ప్రత్యేకంగా అభినందించారు.

# సమ్మర్ క్యాంపులు -- విద్యార్థుల భవిష్యత్ సిద్ధతకు కొత్త దిశ

**కరీంనగర్, మే 20 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా జిల్లా కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, ఐఏఎస్ మార్గదర్శకత్వంలో పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్‌షిప్ విధానంలో సమ్మర్ క్యాంపులు నిర్వహిస్తున్నారు. మే 15 నుండి ప్రారంభమైన ఈ 15 రోజుల క్యాంపుల్లో ప్రభుత్వ, జెడ్పీ, కేజీబీవీ, టీజీఎంఎస్ పాఠశాలల విద్యార్థులు పాల్గొంటున్నారు. 11 ప్రైవేట్ పాఠశాలలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఉచితంగా ఈ క్యాంపులను నిర్వహిస్తున్నాయి. విద్యా ప్రగతి, కమ్యూనికేషన్ నైపుణ్యాలు, సృజనాత్మకత, శారీరక దృఢత్వం, వ్యక్తిత్వ వికాసం వంటి అంశాలపై ప్రత్యేక శిక్షణ అందిస్తున్నారు. పారమిత హెరిటేజ్, పద్మనగర్



పాఠశాలలో ప్రతిరోజూ ఉదయం 9 గంటల నుండి 11 గంటల వరకు స్పోకెన్ ఇంగ్లీష్ తరగతులు జరుగుతున్నాయి. హన్మంతరావు, భావని ఆధ్వర్యంలో గ్రామీణ విద్యార్థులు ఇంగ్లీష్ మాట్లాడే నైపుణ్యాలు, ఆత్మవిశ్వాసం పెంపొందించుకుంటున్నారు. జిల్లా విద్యాశాఖాధికారి అశ్విని తానాజీ వాకడే మాట్లాడుతూ, తరగతి గదులకు అతీతంగా జరిగే విద్యాభ్యాసం విద్యార్థులను భవిష్యత్‌కు సిద్ధం చేస్తుంది. ఈ క్యాంపులు కమ్యూనికేషన్ నైపుణ్యాలతో పాటు దాగి ఉన్న ప్రతిభను వెలికితీసి ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయి అని పేర్కొన్నారు. క్వాలిటీ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి, గంగాధర మండల విద్యాశాఖాధికారి ప్రభాకర్ రావు సమన్వయంతో ఈ కార్యక్రమాలు జరుగుతున్నాయి. అధికారులు ఈ క్యాంపులు ప్రభుత్వ పాఠశాలలలో నమోదు పెంపుతో పాటు విద్యార్థుల సమగ్ర వ్యక్తిత్వ వికాసానికి దోహదం చేస్తాయని విశ్వాసం వ్యక్తం చేశారు. కరీంనగర్ సమ్మర్ క్యాంపులు విద్యార్థుల భవిష్యత్ సిద్ధతకు కొత్త మార్గం చూపుతున్నాయి.

# రైతుల ధాన్యం తక్షణం తరలించాలని తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేసిన బీజేపీ నాయకులు

**గంగాధర, మే 20 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గంలోని పంట కొనుగోలు కేంద్రాల్లో లక్షకు పైగా బస్తాలు నింపి, దాదాపు 50 శాతం ధాన్యం కేంద్రాల్లోనే పేరుకుపోయిందని, ప్రభుత్వం తక్షణం స్పందించి రైతులను ఆదుకోవాలని బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు సింగిరెడ్డి కృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక తహసీల్దార్ నవీన్ కుమార్‌కు బీజేపీ నాయకులు, ప్రజాప్రతినిధులు కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సింగిరెడ్డి కృష్ణారెడ్డి మాట్లాడుతూ అధికార పార్టీ హామీలు కేవలం పత్రికా ప్రకటనలకే పరిమితమవుతున్నాయని, క్షేత్రస్థాయిలో ధాన్యం తరలింపునకు ఎలాంటి చర్యలు కనిపించడం లేదని ఆరోపించారు. రోజుకు కనీసం 3 శాతం కూడా ధాన్యం తరలించడం జరగకపోవడంతో మరో నెల రోజులు గడిచినా తరలింపు పూర్తి కాని పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నెల 25న రోహిణి కార్తె వస్తున్నందున ఆలోపే ధాన్యం పూర్తిగా తరలించాలని జిల్లా యంత్రాంగం ఆదేశించినా, అమలు జరగడం లేదని విమర్శించారు. మిల్లర్లు ధాన్యం దిగుమతి చేసుకోకపోవడంతో లారీ యజమానులు వెనకడుగు వేస్తున్నారని, ప్రభుత్వ



సూచనలను మిల్లర్లు పాటించడం లేదని, సరికదా మిల్లర్ల సూచనలనే ప్రభుత్వం పాటిస్తున్నట్టు కనిపిస్తోందని ఆరోపించారు. గోనె సంచులు సకాలంలో ఇవ్వకపోవడంతో రైతులు స్వయంగా కొనుగోలు చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని, అకాల వర్షాలు పడితే రైతులు, ప్రభుత్వం ఇద్దరూ నష్టపోతారని హెచ్చరించారు. నాణ్యమైన ధాన్యాన్ని బి గ్రేడ్ కింద కొనుగోలు చేస్తున్న మిల్లర్లపై కలెక్టర్ ప్రశ్నించకపోవడం దారుణమని విమర్శించారు. జిల్లా కలెక్టర్ యుద్ధప్రాతిపదికన మిల్లర్లు, అధికారులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి, ధాన్యం తక్షణం తరలించేలా చర్యలు చేపట్టాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ చొప్పదండి రూరల్ అధ్యక్షుడు మొగిలి మహేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మీనారాయణ, జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారాయణ, కౌన్సిలర్ జిట్ట కుమార్, గొల్ల గట్టయ్య, సింగిరెడ్డి భూమిరెడ్డి, కొమ్ము రమేష్, ఎడ్ల సురేష్, చల్ల అనుష్, విలసాగరం అంజయ్య, బైరగొని కిట్టు, సంఘ నరేష్, కిసాన్ మోర్చా పట్టణ అధ్యక్షుడు కళ్లెం మనిష్ రెడ్డి, పెంచికల రమాదేవి, జొంగోని తిరుపతి, దొంతి సంపత్, తాటికొండ కుమార్, మంచి కట్ల మల్లేష్, తాడూరి శివకృష్ణ, రాపల్లి శ్రీనివాస్, గుర్రం సమరసింహారెడ్డి, ఒడ్నాల శశిధర్, అమరగుండ తిరుపతి, నెల్లి అనిల్, ఊరెళ్ల తిరుపతి, ఒరుగుల తిరుపతి, బైకన్ రాజు, బైర మల్లేష్, కాలోజీ వెంకటరమణ, చుక్క శ్రీకాంత్, కొత్తూరి అశోక్, అర్ధవెల్లి శ్రీనివాస్, స్వర్గం కళ్యాణ్, భక్తుల నరేష్ తదితరులు పాల్గొన్నారు. రైతుల ధాన్యం తక్షణం తరలించాలని బీజేపీ నేతలు తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు.

# జిల్లాలో కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ సమక్షంలో బంద్ విజయవంతం

**కరీంనగర్, మే 20 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ఆల్ ఇండియా కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్, తెలంగాణ కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ పిలుపు మేరకు దేశవ్యాప్త బంద్‌లో భాగంగా కరీంనగర్ జిల్లా కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా మెడికల్ షాపులు స్వచ్ఛందంగా మూసివేయబడ్డాయి. ఉదయం 9 గంటలకు స్థానిక కెమిస్ట్ భవన్‌లో సమావేశమైన కెమిస్టులు బంద్‌కు సంఘీభావం ప్రకటించారు. అనంతరం సభ్యులు కలిసి జిల్లాలో ఎక్కడైనా షాపులు తెరిచి ఉంటే వారిని ప్రత్యక్షంగా కలిసి బంద్‌లో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. జిల్లాలోని సుమారు 1250 మెడికల్ షాపులలో అధిక శాతం బంద్‌లో పాల్గొన్నాయి. ప్రజలకు అత్యవసర మందుల సరఫరాలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. అపోలో రీచ్ హాస్పిటల్‌లోని అపోలో ఫార్మసీ, ప్రభుత్వ ఆసుపత్రుల ఫార్మసీలు మరియు కొంతమంది హాస్పిటల్ ఫార్మసీలు అత్యవసర సేవల



కోసం అందుబాటులో ఉంచబడ్డాయి. డ్రగ్ కంట్రోల్ డిపార్ట్‌మెంట్‌తో సమన్వయం చేసి అత్యవసర మందులు అవసరమైన వారికి సరఫరా చేశారు. బంద్ ప్రధాన డిమాండ్లు ఆన్‌లైన్ ఫార్మసీల నియంత్రణ, కోవిడ్ సమయంలో ప్రవేశపెట్టిన జి.ఎస్.ఆర్ 220 నిబంధనల రద్దు. కార్పొరేట్ సంస్థలు ఈ నిబంధనలను ఆధారంగా చేసుకొని మందులను డోర్ డెలివరీ ద్వారా విక్రయించడం వల్ల చిన్న, మధ్యతరహా కెమిస్టులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కెమిస్టులు తెలిపారు. సరైన ధృవీకరణలు లేకుండా నకిలీ ప్రిస్క్రిప్షన్లతో యాంటీబయోటిక్స్, హ్యాబిట్ ఫార్మింగ్ డ్రగ్స్ ఆన్‌లైన్ ద్వారా విక్రయించడం ప్రజారోగ్యానికి ప్రమాదకరమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు కమటాల రామ్మోహన్, జనరల్ సెక్రటరీ గుండా మునిందర్ రాజు, కోశాధికారి కొంజర్ల మహేష్, వైస్ ప్రెసిడెంట్ ఆడెపు కమలాకర్, పైడ శ్రీనివాస్, జిల్లా అమర్ మరియు పలువురు కెమిస్టులు పాల్గొన్నారు. ప్రజారోగ్య రక్షణ కోసం ఆన్‌లైన్ ఫార్మసీల నియంత్రణ, నిబంధనల రద్దు అవసరమని కెమిస్టులు స్పష్టం చేశారు.

# దేవరకొండలో ప్రశాంతంగా ముగిసిన మెడికల్ షాపుల బంద్

**దేవరకొండ మే 20 (నీలగిరి ఎక్స్ ప్రెస్).** నల్గొండ జిల్లా దేవరకొండ నియోజకవర్గంలో మెడికల్ షాపుల బంద్ ప్రశాంతంగా, విజయవంతంగా ముగిసింది. 'ది ఆలిండియా ఆర్గనైజేషన్ ఆఫ్ కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్' జాతీయ సంస్థ పిలుపులో భాగంగా... 'ది తెలంగాణ కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్' మరియు స్థానిక 'దేవరకొండ కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్' ఆధ్వర్యంలో ఈ బంద్‌ను నిర్వహించారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న మెడికల్ షాపుల యజమానులు స్వచ్ఛందంగా షాపులను మూసివేసి నిరసన తెలిపారు. అయితే, అత్యవసర సమయాల్లో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన జాగ్రత్తలు తీసుకున్నామని, ప్రజలు




కూడా తమ నిరసనకు సహకరించాలని అసోసియేషన్ ప్రతినిధులు కోరారు. అత్యవసరం పరిస్థితులలో మెడిసిన్ ( మందులు) అమ్మేందుకు గార్లపాటి జగతయ్య మెడికల్ హాల్ అందుబాటులో ఉంచినట్లు యూనియన్ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌరవ అద్యక్షులు గార్లపాటి జగతమ్య, అద్యక్షులు" గుంటోజు చంద్రశేఖర్ కార్యదర్శి – బాల గణేష్, కోషదికారి: పొట్ట బత్తుల శేఖర్, తదితరుల కార్యసద్యులు, తదితర కెమిస్ట్ సోదరులు రియాజ్, శ్రవణ్, రియాండ్, నాగరాజు, మారం మల్లయ్య , కృష్ణ ( అపోలో ),( మెడిప్లస్ ) ప్రశాంత్, బాబా, తదితరులు ఉన్నారు.

# ఘనంగా జీబీఎన్ ఎలైట్ సొసైటీ తొలి వార్షికోత్సవం








**హైదరాబాద్, మే 20 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
కర్మన్‌ఘాట్‌లోని శుభం ప్యాలెస్‌లో జీబీఎన్ ఎలైట్ సొసైటీ తొలి వార్షికోత్సవ వేడుకలు వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర గీత కార్మికుల ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ అధ్యక్షుడు పల్లె రవికుమార్, పల్లె కళ్యాణి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.వారు మాట్లాడుతూ గౌడులు ఆర్థికంగా ఎదగడానికి వేదికను ఏర్పాటు చేసిన నిర్వాహకులను అభినందించారు. జీబీఎన్ ఎలైట్ సొసైటీ మరింత విస్తరించి సమాజంలో ఐక్యత, సేవా భావం, పరస్పర సహకారాన్ని పెంపొందించే వేదికగా నిలవాలని ఆకాంక్షించారు. సభ్యులు చేపడుతున్న కార్యక్రమాలను ప్రశంసిస్తూ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకలో మాజీ ఎంపీ, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ బూర నర్సయ్య, గోపా అధ్యక్షుడు బండి సాయన్న, సినీ నటుడు సంజయ్, ముద్దగౌని రామ్ మోహన్ తదితర ప్రముఖులు పాల్గొన్నారు.జీబీఎన్ ఎలైట్ సొసైటీ తొలి వార్షికోత్సవం గౌడ సమాజంలో ఐక్యతకు ప్రతీకగా నిలిచింది.

# విజయవంతంగా కపిల్ విద్యా వారధి స్కాలర్షిప్ పరీక్ష



**కరీంనగర్, మే 20 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
కపిల్ విద్యా భారతి ఆధ్వర్యంలో 2025--26 విద్యా సంవత్సరానికి పదవ తరగతిలో 520 పైగా మార్కులు సాధించిన విద్యార్థుల కోసం నిర్వహించిన స్కాలర్షిప్ అర్హత పరీక్ష విజయవంతంగా జరిగింది. ఈ పరీక్ష స్థానిక శ్రీ సరస్వతి శిశు మందిర్ ఉన్నత పాఠశాల ఇంగ్లీష్ మీడియంలో జరిగింది.తెలంగాణలోని 19 జిల్లాల నుంచి 595 మంది విద్యార్థులు హాజరయ్యారని నిర్వాహకులు తెలిపారు. ఎంపికైన విద్యార్థులకు కపిల్ విద్యా వారధి వారు కోరుకున్న రంగంలో స్థిరపడే వరకు ఉచిత భోజనం, వసతి, కాలేజీ ఫీజులు భరిస్తారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బల్మూరి కరుణాకర్ రావు, అప్పిడి రాజారెడ్డి, సంగోజు సత్యనారాయణ చారి, నంది శ్రీనివాస్, కూర రమేశ్, గీకురు శ్రీనివాస్, కోల అన్నారెడ్డి, గట్టు శ్రీనివాస్, శ్రీరామోజు సుభాష్, వకులాదేవి తదితరులు పాల్గొన్నారు. కపిల్ విద్యా వారధి స్కాలర్షిప్ పరీక్ష పేద ప్రతిభావంతుల విద్యార్థులకు ఉన్నత విద్యకు మార్గం సుగమం చేస్తోంది.

# అంగన్వాడీ కేంద్రంలో ప్రీ స్కూల్ మేళా



**కరీంనగర్ రూరల్, మే 20 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
కరీంనగర్ అర్బన్ ప్రాజెక్ట్ దుర్షెడ్ సెక్టార్ నల్లగుంటపల్లి అంగన్వాడీ కేంద్రంలో పి డ జి ప్రతం ఆధ్వర్యంలో ప్రీ స్కూల్ మేళా జరిగింది.ఈ సందర్భంగా సిపిడిఓ సబిత మాట్లాడుతూ వచ్చే విద్యా సంవత్సరంలో తల్లిదండ్రులు తప్పకుండా పిల్లలను అంగన్వాడీ కేంద్రంలో చేర్పించాలని సూచించారు. 3 నుండి 6 సంవత్సరాల పిల్లలలో మెదడు అభివృద్ధి వేగంగా జరుగుతుందని, అంగన్వాడీ నిర్వహించే ప్రీ స్కూల్ కార్యక్రమాలు శారీరక ఎదుగుదలకు, ఆట పాటలతో విద్యను బోధించడంలో ఎంతో ఉపయోగకరమని వివరించారు. మాస్టర్ ట్రైనర్ రాజేందర్ తల్లిదండ్రుల సమక్షంలో పిల్లల అభివృద్ధిని ఆట పాటల ద్వారా అంచనా వేసి రిపోర్ట్ కార్డులు అందజేశారు.ఈ కార్యక్రమంలో సిపిడిఓ సబిత, సూపర్వైజర్ రాజమణి, మాస్టర్ ట్రైనర్ రాజేందర్, అంగన్వాడీ టీచర్ లక్ష్మి, పిల్లలు పాల్గొన్నారు.పిల్లల సమగ్ర అభివృద్ధికి అంగన్వాడీ ప్రీ స్కూల్ మేళా దోహదం చేస్తోంది.

# వరి కొనుగోళ్లలో నాల్గవ స్థానంలో పెద్దపల్లి

**- ఎమ్మెల్యే విజయరమణ**



**పెద్దపల్లి, మే 20 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
పెద్దపల్లి నియోజకవర్గంలో వరి మరియు మొక్కజొన్న కొనుగోళ్లు పారదర్శకంగా జరుగుతున్నాయని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే విజయరమణ రావు తెలిపారు. మాజీ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి చేసిన ఆరోపణలను ఖండిస్తూ, ఆయన హయంలోనే రైతుల పంటలకు భారీ కోతలు విధించి నష్టపరిచిన ఘనత వారిదేనని విమర్శించారు.రాష్ట్రంలో వరి కొనుగోళ్లలో పెద్దపల్లి నాల్గవ స్థానంలో ఉందని గుర్తు చేస్తూ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించి రైతుల మొహంలో ఆనందం చూసామని అన్నారు. మార్క్‌ఫెడ్ ద్వారా మక్కలు కొనుగోలు చేస్తూ, మార్కెటింగ్ లేకున్నా నష్టాన్ని భరిస్తూ ప్రభుత్వం ముందుకు వెళ్తోందని వివరించారు. గత బీఆర్ఎస్ పాలనలో రైతులకు అన్యాయం జరిగిందని, మట్టి అక్రమ దందాలు, ఇసుక మాఫియా కార్యకలాపాలు ప్రజలకు తెలిసిందేనని మండిపడ్డారు. మనోహర్ రెడ్డి మరియు బీఆర్ఎస్ నేతలు వరి కొనుగోలు విషయంలో మాట్లాడటం హాస్యాస్పదమని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్, వ్యవసాయ మార్కెట్ చైర్మన్లు, మున్సిపల్ చైర్మన్లు, కౌన్సిలర్లు, పలు గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచులు, కాంగ్రెస్ పార్టీ మండల, పట్టణ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. పెద్దపల్లి రైతులకు అండగా నిలుస్తున్నామని ఎమ్మెల్యే విజయరమణ రావు స్పష్టం చేశారు.

# తేనెటీగలు పంటల దిగుబడిని పెంచడంతో పాటు జీవ వైవిధ్యాన్ని కాపాడడంలో కీలక పాత్ర పోషిస్తాయి

**-ఎమ్మెల్యే వంశీకృష్ణ**





**అమ్రాబాద్, మే 20 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
నాగర్‌కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం మల్లాపూర్ పెంటలో గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో చెంచు మండల మహిళా సమాఖ్య సమక్షంలో శాస్త్రీయ తేనెటీగల పెంపకం, తేనె ఉత్పత్తి జీవనోపాధి కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ముఖ్య అతిథిగా పాల్గొని లబ్ధిదారులకు తేనెటీగల పెట్టెలను పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ తేనెటీగలు పంటల దిగుబడిని పెంచడంతో పాటు జీవ వైవిధ్యాన్ని కాపాడడంలో కీలక పాత్ర పోషిస్తాయని, చిన్న రైతులు కూడా సులభంగా తేనెటీగల పెంపకం చేపట్టవచ్చని సూచించారు. సూర్యకాంతి, ఆవాలు, పత్తి, పుచ్చకాయ, మామిడి, కందులు, నువ్వులు, మిరప, టమోటా, వంకాయ, దోసకాయ వంటి పంటల పరాగసంపర్కానికి తేనెటీగలు ఎంతగానో సహాయపడతాయని గుర్తు చేశారు. ఏపిస్ సెరానా ఇండికా అనే భారతీయ తేనెటీగ మన దేశానికి చెందిన స్వదేశీ జాతి అని, ఇది అడవులు, గ్రామాలకు అనుకూలమని వివరించారు.తేనెటీగల పెట్టెలను క్రమం తప్పకుండా పరిశీలించి శుభ్రంగా ఉంచాలని, పుష్పాలు సమీపంలో ఉండేలా చూడాలని, చీడపీడల నుండి రక్షించాలని సూచించారు. తేనెను నైతికంగా సేకరించాలని, బీ మిత్ర, బీ సఖి సిబ్బందితో సంప్రదింపులు కొనసాగించాలని, బీ క్రైండ్ యాప్‌లో వివరాలు నమోదు చేయాలని లబ్ధిదారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో అమ్రాబాద్ సర్పంచ్ చిగురుల కోటయ్య, మన్ననూర్ సర్పంచ్ మంజుల, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఎం.ఏ. రహీం, వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ వెంకటయ్య, సింగిల్ విండో చైర్మన్ గణేష్, దాసరి శ్రీనివాసులు, మహిళా సంఘాల సభ్యులు, కాంగ్రెస్ నాయకులు, గిరిజన నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.శాస్త్రీయ తేనెటీగల పెంపకం గ్రామీణ మహిళలకు జీవనోపాధి, రైతులకు అధిక దిగుబడి అందిస్తోంది.

# రైతులను నిలువునా దోచుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**- గంగాడి కృష్ణారెడ్డి**



**కరీంనగర్ రూరల్, మే 20 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
మిల్లర్లతో కుమ్మక్కై ఏ గ్రేడ్ ధాన్యాన్ని బి గ్రేడ్‌గా మార్చి రైతులను దోచుకుంటున్నారని బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి తీవ్రంగా విమర్శించారు. కొత్తపల్లి మండలంలోని పంట కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడుతూ, రేవంత్ రెడ్డి ప్రభుత్వం కొత్త తరహా దోపిడీకి తెరలేపిందని ఆరోపించారు. నాణ్యమైన ధాన్యాన్ని కావాలనే బి గ్రేడ్‌గా మార్చి క్వింటాల్‌కు రూ.20 చొప్పున కోత విధిస్తున్నారని, కొనుగోలు కేంద్రాలను ఆలస్యంగా ప్రారంభించడం వల్ల తేమ శాతం తగ్గి రైతులు అదనంగా 7 కిలోల ధాన్యం నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎఫ్‌సీఐ నిబంధనలకు విరుద్ధంగా మిల్లర్లు అధికార పార్టీ అండతో చెలరేగిపోతున్నారని మండిపడ్డారు.గతంలో టీఆర్ఎస్ పాలనలో సంచికి 5--6 కిలోల తరుగు తీసి రైతులకు అన్యాయం జరిగిందని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అదే బాటలో మరింత దోపిడీ చేస్తోందని విమర్శించారు. రైతులకు ఎలాంటి ఆంక్షలు లేకుండా, తాలు--తరుగు కోతలు విధించకుండా పంట కొనుగోళ్లు చేపట్టాలని, కొనుగోలు కేంద్రాలకు లారీల సంఖ్యను రెట్టింపు చేయాలని డిమాండ్ చేశారు.నాణ్యమైన ధాన్యాన్ని బి గ్రేడ్ కింద కొనుగోలు చేస్తున్న మిల్లర్లపై, బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్న సివిల్ సప్లై అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, చీటింగ్ కేసులు నమోదు చేయాలని ఆయన కోరారు. అకాల వర్షాలతో రైతులు నష్టపోకుండా టార్పాలిన్‌లు సరఫరా చేయాలని, కాటా చిట్టి ప్రకారమే పేమెంట్ చేయాలని, రవాణా సౌకర్యం మెరుగుపరచాలని డిమాండ్ చేశారు.తరువాత మండల తహసిల్దార్ కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కుంట తిరుపతి, జోన్ అధ్యక్షుడు ముత్తునూరి హరీష్, జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు రాజిరెడ్డి, సర్పంచులు, ఉపసర్పంచులు, సెన్సార్ బోర్డు సభ్యులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.రైతాంగాన్ని నిలువునా దోచుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీయాలని బీజేపీ నేతలు డిమాండ్ చేశారు.

# మానవత్వం చాటుకున్న హోంగార్డు




**నందికొట్కూరు, మే 20 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
మిడుతూర్ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న హోంగార్డు శ్రీనివాసులు మానవత్వాన్ని చాటుకున్నారు.నందికొట్కూరు శివారులో జేసీబీ సేల్స్‌మాన్ సతీష్ తన బ్యాగ్‌ను పోగొట్టుకోగా, అందులో రూ.50 వేల నగదు, ఫైల్స్, కార్డులు, ట్యాబ్ ఉన్నాయి. ఆ బ్యాగ్‌ను హోంగార్డు శ్రీనివాసులు గుర్తించి, సీఐ టి. సుబ్రహ్మణ్యంకు అందజేశారు. ఆధార్ కార్డు ఆధారంగా సతీష్‌ను పిలిపించి, బ్యాగ్‌ను తిరిగి అందజేశారు.ఈ సందర్భంలో సీఐ సుబ్రహ్మణ్యం హోంగార్డు శ్రీనివాసులను అభినందించారు.

# మృతురాలి కుటుంబానికీ ఆర్థిక సాయం అందజేత



**ఆమనగల్లు, మే 20 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ఆమనగల్లు మండలం చింతలపల్లి గ్రామానికీ చెందిన కొప్పు యాదమ్మ బుధవారం అనారోగ్యంతో మృతి చెందింది. విషయం తెలుసుకున్న స్థానిక బీఆర్ఎస్ పార్టీ నాయకులు మృతురాలి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపి మనోధైర్యం కల్పించారు. తెలంగాణ రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, తలకొండపల్లి మాజీ జడ్పీటీసీ ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ అధినేత ఉప్పల వెంకటేష్ సహకారంతో 3వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ కుమార్, వార్డ్ సభ్యులు నరసింహ, కొప్పు పెద్ద బాలయ్య, కొప్పు సాయిలు, బలరాం, ఆనందం, కృష్ణయ్య, రాములు జంగయ్య, బాలకిష్టయ్య, చేట్టయ్య, రమేష్, సంతోష్, కుమార్, శ్రీకాంత్, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# అంపశయ్యపై అవ్వ

---------------------------

-డొక్కు మంచం పైన
డొక్కలెండుచునుండ
ముక్కుతూ మూల్గుతూ
బక్క చిక్కిన ముసలవ్వ
-కృంగి కృషించి నీరసించి
నశించే దశకు చేరువైంది
స్పృహలో ఉన్నా
నిస్పృహే నిలకడగా ఉంది
ఆశపై నిరాశ
ఆధిపత్యం చెలాయిస్తుంది
-పెనిమిటి ఉన్నన్ని రోజులు
పెద్దరికం నడిచింది
ఆయన దారిలో
ఆయన వెళ్లాక
అవ్వ బతుకు
చితికిపోయింది
-తాను సంపాదించిన భువనంలోనే
నూతన భవనాలు
నిర్మించిన సుతులు
తనను వారితో గాక
కంపుకొట్టే మనసుతో
పాత కొంపలోనే
రోతగా వదిలారు
-ఆస్తులతో పాటు
ఆత్మీయతను
సమాన వంతులుగా
పంచిన అవ్వను
కొడుకులు చెరోనెల
వంతులుగా పంచుకున్నారు
పొద్దు మాపు సద్దిపంపి
సుద్దులు చెబుతున్నారు
-జీవన వేదాంతం తెలిసిన అవ్వ
రాద్ధాంతం చేయక
అనుభవ సారాన్ని
గీతాసారంగా భావించి
కృష్ణుడు, పార్థుడు తానై
మౌనవ్రతం పాటిస్తుంది
-కానీ
అవ్వ పెట్టిన
బుక్కెడు బువ్వ తినే కుక్క
అవ్వ పక్క దగ్గర
పక్కాగా ఉంటుంది
చిత్రం ఏమిటంటే
ఒక్కోసారి ఆ కుక్క
విశ్వాసం లేని కుక్కల్ని
అవ్వ దగ్గరికి రాకుండా
తరిమికొడుతుంది



Ch. శ్రీనివాస్
ఉపాధ్యాయుడు
ZPHS కనుకుల
స్వగ్రామం :ఎలిగేడు
( వృద్ధాప్యంలో తల్లిదండ్రులను ప్రేమగా చూసుకోవాలనే చిన్న సందేశం)

# బెస్ట్ అవైలబుల్ స్కీం కింద ప్రముఖ ప్రైవేట్ పాఠశాలల్లో దళిత విద్యార్థులకు సీట్లు కేటాయించాలి

### కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున



**నల్లగొండ, మే 20 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న బెస్ట్ అవైలబుల్ స్కీం (బెస్ట్ అవైలబుల్ స్కిమ్) క్రింద దళిత విద్యార్థినీ విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వమే పూర్తి వ్యయభారం భరించి నల్లగొండ జిల్లాలో ప్రైవేట్ పాఠశాలల్లో విద్యాబోధన నిర్వహిస్తున్నదని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున పేర్కొన్నారు. ఈరోజు నల్లగొండ జిల్లా కలెక్టర్ బి చంద్రశేఖర్ గారికి కులవేక్ష వ్యతిరేక పోరాట సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించడం జరిగింది ఈ పథకం ద్వారా పేద, వెనుకబడిన వర్గాల విద్యార్థులకు ఉన్నత విద్యను అభ్యసించే అవకాశం లభిస్తున్నప్పటికీ ప్రస్తుతం కొన్ని పరిమిత ప్రైవేట్ పాఠశాలలకే దీూూ స్కీం పరిమితం కావడం వల్ల అనేక మంది దళిత విద్యార్థులు నాణ్యమైన విద్యకు దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో సెయింట్ ఆల్ఫోన్సస్, లిటిల్ ఫ్లవర్ వంటి ప్రముఖ పాఠశాలల్లో దీూూ స్కీం కింద సీట్లు కేటాయించేవారని గుర్తుచేశారు.ప్రైవేట్ పాఠశాలలకు ప్రభుత్వం అన్ని రకాల అనుమతులు, సౌకర్యాలు కల్పిస్తున్న నేపథ్యంలో పేద దళిత, గిరిజన విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని జిల్లా యంత్రాంగం ప్రత్యేక చొరవ తీసుకొని ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాలను ఒప్పించి దీూూ స్కీం కింద ఎక్కువ సంఖ్యలో సీట్లు కేటాయించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

నల్లగొండ పట్టణంలోని క్రింది ప్రముఖ విద్యాసంస్థల్లో దీూూ స్కీం అమలు చేయాలని కోరారు:

1. ఎస్పిఆర్ స్కూల్
2. ఎంవిఆర్ స్కూల్
3. ఏకలవ్య స్కూల్
4. సెయింట్ ఆల్ఫోన్సస్ స్కూల్
5. లిటిల్ ఫ్లవర్ స్కూల్
6. నారాయణ స్కూల్
7. శ్రీ చైతన్య స్కూల్
8. గౌతమ్ మోడల్ స్కూల్
9. వేదాంత స్కూల్
10. గీతం మోడల్ స్కూల్
11. మూర్తి స్కూల్
12. స్రవంతి స్కూల్
13. విపస్య స్కూల్
14. ఓక్ ట్రీ స్కూల్

దళిత విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని జిల్లా కలెక్టర్ వెంటనే జోక్యం చేసుకొని సంబంధిత పాఠశాల యాజమాన్యాలతో సమావేశం నిర్వహించి దీూూ స్కీం కింద తగిన సంఖ్యలో సీట్లు కేటాయించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు రెమిడాల పరుష రాములు, జిల్లా సహాయ కార్యదర్శి గాదె నరసింహ, బొల్లు రవీందర్ ,జిల్లా నాయకులు మాతంగి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.


# ఘనంగా జూనియర్ ఎన్టీఆర్ జన్మదిన వేడుకలు





**నందికొట్కూరు, మే 20 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ఉమ్మడి కర్నూల్ జిల్లా అధ్యక్షుడు శేఖర్ చౌదరి ఆదేశాల మేరకు జూనియర్ ఎన్టీఆర్ జన్మదిన వేడుకలను అభిమానులు ఘనంగా నిర్వహించారు.శాంతి థియేటర్ వద్ద అభిమానుల సమక్షంలో కేక్ కటింగ్ చేసి, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో పండ్లు పంపిణీ చేశారు. "జై ఎన్టీఆర్" నినాదాలతో పట్టణం మార్మోగింది.ఈ వేడుకలను నందికొట్కూరు ఎన్టీఆర్ ఫోర్స్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో కాజా, అబ్దుల్లా, మన్సూర్, లడ్డు, భాష, ఫైజుల్లా, సుభాన్, ఇలియాస్, మధు, హుస్సేన్ బాషా, అశోక్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# భక్తులకు సదుపాయాలపై సమీక్ష





**శ్రీశైలం, మే 20 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామివారి దేవస్థానంలో భక్తుల సౌకర్యాల కల్పనపై కార్యనిర్వహణాధికారి యం. శ్రీనివాసరావు సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "అన్ని విభాగాలు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ దర్శనం, మంచినీటి సదుపాయం, అన్నప్రసాదం, శౌచాలయాలు, పారిశుద్ధ్యం వంటి మౌలిక వసతులపై 90 శాతం సానుకూల స్పందన రావాలి. విధులలో ఎట్టి పరిస్థితుల్లోనూ అలసత్వం ఉండకూడదు" అని స్పష్టం చేశారు.వేసవికాలం దృష్ట్యా ప్రధాన కూడళ్లలో ఉచిత చలివేంద్రాలు ఏర్పాటు చేసి, భక్తులకు మంచినీరు, మజ్జిగ అందిస్తున్నామని తెలిపారు. ఆలయ ప్రాంగణంలో మట్టికుండలు, క్యూలైన్లలో నిరంతర నీటి సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.అన్నప్రసాద భవనంలో శుచీశుభ్రత, తాజా కూరగాయల వినియోగం, రుచికరమైన వంటకాలు, ఆత్మీయ వడ్డనపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ప్రతి హాలులో వడ్డన సజావుగా జరిగేలా పర్యవేక్షణ ఉండాలని అన్నారు.పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బందీగా ఉండి, చెత్తను ఎప్పటికప్పుడు తొలగించాలని, దేవస్థానం కల్పిస్తున్న సౌకర్యాలను ఆలయ ప్రసార వ్యవస్థ ద్వారా భక్తులకు తెలియజేయాలని ఆయన ఆదేశించారు.

# మెదక్ జిల్లా జాయింట్ కలెక్టర్ కలిసిన పోలీస్ కృష్ణ



**టేక్మాల్ ప్రతినిధి మే 20 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** మెదక్ జిల్లా జెయింట్ కలెక్టర్ నాగేష్ ను మర్యాదపూర్వకంగా కలిసి తమ తీపి గుర్తులు గుర్తుచేస్తూ రాజకీయ ఎంట్రీ గురించి తెలియజేశారు పేదలకు తన వంతు సహాయం ఎల్లప్పుడూ ఉంటుందని పోలీస్ కృష్ణ అంటే పేదలకు అండగా ఉంటాడని అన్నా అంటే వెంటనే స్పందిస్తాడని పేదలకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని కాంగ్రెస్ సీనియర్ నాయకులు పోలీస్ కృష్ణ తెలిపారు,

# గ్రామీణ యువత క్రీడాస్ఫూర్తి పెంపొందించుకోవాలి



**వెల్దండ, మే 20 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** వెల్దండ మండల రాచూరు గ్రామంలో నిర్వహించిన ఆర్పీఎల్ క్రికెట్ టోర్నమెంట్లో రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "క్రీడలు వినోదానికి మాత్రమే కాదు, యువతలో క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, స్నేహభావం పెంపొందించే సాధనం. గెలుపు--ఓటములు సహజం, కానీ క్రీడాస్ఫూర్తి అత్యంత ముఖ్యమైనది. గ్రామీణ యువతలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడంలో ఇలాంటి టోర్నమెంట్‌లు మంచి అవకాశాలు. భవిష్యత్తులో జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో రాణించాలని ఆశిస్తున్నాను" అని సూచించారు.టోర్నమెంట్ విజయవంతంగా నిర్వహించిన నిర్వాహకులను ఆయన అభినందించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పుట్టా రామిరెడ్డి, నాగులు నాయక్, గోవర్ధన్, అనిల్ కుమార్, సింగం విజయ్ గౌడ్, సర్పంచ్ శ్రీనివాస్, ఉప సర్పంచ్ గణేష్, మాజీ సర్పంచ్ పవన్ కుమార్, మాజీ ఎంపీటీసీ వెంకటయ్య, తాజుదిన్, రాజు, రమేష్, నగేష్, నరేష్, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

# దేశవ్యాప్తంగా మెడికల్ షాపుల బంద్



**మహబూబాబాద్, మే 20 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ఆన్‌లైన్ ఫార్మసీల అక్రమ విక్రయాలు, చైన్ ఫార్మసీలు ఇస్తున్న అధిక డిస్కౌంట్లను నిరసిస్తూ అఖిల భారత ఔషధ వ్యాపారుల సంఘం పిలుపు మేరకు దేశవ్యాప్తంగా మెడికల్ షాపులు బంద్ జరిగాయి.జిల్లా కేంద్రంలో మెడికల్ షాప్ యజమానులు స్వచ్ఛందంగా బంద్ పాటించారు. పట్టణంలో ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వహించారు.జిల్లా అధ్యక్షుడు సంపత్ రావు మాట్లాడుతూ, "ఆన్‌లైన్ విక్రయాలు, కార్పొరేట్ డిస్కౌంట్ల వల్ల రిటైల్, హోల్‌సేల్ కెమిస్టులు తీవ్ర నష్టపోతున్నారు. దశాబ్దాలుగా సేవలందిస్తున్న మెడికల్ షాపుల మనుగడ ప్రశ్నార్థకమైంది. జీ.ఓ. 220 రద్దు చేసి, జీ.ఓ. 817 సవరించి ఆన్‌లైన్ ఫార్మసీలను నియంత్రించాలి" అని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సోమా పురుషోత్తం, కోశాధికారి రాజు, రవి, రంగారెడ్డి, రామకృష్ణ, మురళి, మధు, సతీష్, తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గౌరవ్ టూరిస్ట్ రైలు -- ప్రత్యేక యాత్రలు



**మహబూబాబాద్, మే 20 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** భక్తులకు ఆధ్యాత్మిక యాత్రను మరింత సౌకర్యవంతంగా అందించేందుకు ఇండియన్ రైల్వే క్యాటరింగ్ అండ్ టూరిజం కార్పొరేషన్ (ఐఆర్‌టీసీ) భారత్ గౌరవ్ టూరిస్ట్ రైలును హైదరాబాద్ నుంచి మూడు ప్రత్యేక ప్యాకేజీలతో ప్రారంభిస్తోంది.మే 24న మొదలయ్యే యాత్ర తిరువన్నమలై, రామేశ్వరం, కన్యాకుమారి, తంజావూరు, చిదంబరం వరకు కొనసాగి మే 31న ముగుస్తుంది. సాధారణ టికెట్ ధర రూ.14,500, 3-ఏసీ రూ.21,700, 2-ఏసీ రూ.27,900గా నిర్ణయించారు.జూన్ 16న ప్రారంభమయ్యే సప్త జ్యోతిర్లింగ దర్శన యాత్రలో మహాకాళేశ్వర్, ఓంకారేశ్వర్, ద్వారక, సోమనాథ్, భీమాశంకర్, త్రయంబకేశ్వర్, గృశ్నేశ్వర్ ఆలయాలను దర్శించే అవకాశం కల్పిస్తారు. ఈ యాత్ర జూన్ 26న ముగుస్తుంది. టికెట్ ధరలు సాధారణ రూ.17,600, 3-ఏసీ రూ.26,700, 2-ఏసీ రూ.34,600.జూలై 4న ప్రారంభమయ్యే బైద్యనాథ్ ధామ్--అయోధ్య--కాశీ పుణ్యక్షేత్ర యాత్ర జూలై 13 వరకు కొనసాగుతుంది. ఈ యాత్రలో పూరి, కొనార్క్, బైద్యనాథ్ ధామ్, వారణాసి, అయోధ్య, ప్రయాగరాజ్ దర్శనాలు ఉంటాయి. టికెట్ ధరలు సాధారణ రూ.16,400, 3-ఏసీ రూ.25,500, 2-ఏసీ రూ.33,100.యాత్రికులకు హోటల్ బస, శాఖాహార భోజనం, స్థానిక రవాణా, ట్రావెల్ ఇన్సూరెన్స్, టూర్ మేనేజర్ సహాయం వంటి సదుపాయాలు ప్యాకేజీలో భాగంగా అందిస్తారని ఐఆర్‌టీసీ మేనేజర్ పీ.వి. వెంకటేష్ తెలిపారు.

# జర్నలిస్టులకు టోపీలు పంపిణీ



**నందికొట్కూరు, మే 20 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** నందికొట్కూరు మండలం అల్లూరు గ్రామంలో ఆల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జర్నలిస్టులకు ఎమ్మెల్యే గిత్త జయసూర్య టోపీలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "జర్నలిస్టులు ఎండ, వాన లెక్కచేయకుండా సమాచారాన్ని సేకరించడానికి కష్టపడుతున్నారు. వేసవిలో అధిక ఉష్ణోగ్రతల కారణంగా ఆరోగ్యాన్ని కాపాడుకోవడం అవసరం. జర్నలిస్టుల కోసం టోపీలు పంపిణీ చేయడం హర్షణీయమైన విషయం" అని అన్నారు.జిల్లా అధ్యక్షుడు బి. ఆనంద్ కుమార్ మాట్లాడుతూ, "ప్రతి వేసవిలో జర్నలిస్టుల ఆరోగ్యం దృష్టిలో ఉంచుకొని టోపీలు పంపిణీ చేయడం మా వంతు సహాయం" అని తెలిపారు.ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు రామాంజనేయులు, జయరాజు, గోపి, నాగరాజు, ఇమ్మాన్ రాజు, జమ్ములయ్య, రహంతుల్లా, పగడం నాగరాజు, శేషన్న, పరమేష్, ఉసెనాలం, హరి తదితరులు పాల్గొన్నారు.

## విత్తనాల కొనుగోలులో రైతులు జాగ్రత్తలు పాటించాలి



**ఆమనగల్లు, మే 20 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని మండల వ్యవసాయాధికారి శ్రీనివాస్ గౌడ్ సూచించారు. ఆమనగల్లు మండలంలో బుధవారం ఏవో విత్తన దుకాణాలను తనిఖీ చేసి పత్తి, కంది, వరి విత్తనాల నిల్వలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులు గుర్తింపు పొందిన అధికారిక డీలర్ల వద్దే విత్తనాలు కొనాలని తెలిపారు. కొనుగోలు చేసిన విత్తనాలకు తప్పనిసరిగా రసీదు (బిల్లు) తీసుకోవాలన్నారు. విత్తన ప్యాకెట్లను, బిల్లులను పంట కాలం ముగిసే వరకు భద్రపరుచుకోవాలన్నారు.

## అంబేద్కర్ యువజన సంఘం అధ్వర్యంలో చెస్ పోటీలు



**ఆమనగల్లు, మే 20 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** ఆమనగల్లు అంబేద్కర్ యువజన సంఘం అధ్వర్యంలో ఈనెల 31న పట్టణ కేంద్రంలో చెస్ పోటీలను నిర్వహిస్తున్నట్లు ఆసంఘం అధ్యక్షుడు లండం చిన్న జంగయ్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. అదేవిధంగా ఆమనగల్లులో అంబేద్కర్ యువజన సంఘం స్థాపించినప్పటి నుంచి అధ్యక్షులుగా బాధ్యతలు చేపట్టిన మాజీ అధ్యక్షులకు సన్మాన కార్యక్రమం మరియు అన్నదానం ఉంటుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, మాజీ ఎమ్మెల్యే గుర్కా జైపాల్ యాదవ్, జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యుడు తల్లోజు ఆచారి, మున్సిపల్ ఛైర్మన్ పత్యానాయక్, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ యాట గీత నర్సింహా హాజరవుతారని పేర్కొన్నారు. అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్తూ మండలంలో అంబేద్కర్ సంఘాన్ని బలోపేతం చేస్తూ అన్ని వర్గాల ప్రజల సమస్యల పరిష్కారానికై కృషి చేస్తామని అధ్యక్షుడు లండం చిన్న జంగయ్య పేర్కొన్నారు. కార్యక్రమంలో రమేష్, రంజిత్, అప్సర్, రమేష్, యాదయ్య, సురేష్, శేఖర్, మహేష్ తదితరులు ఉన్నారు.

## పందిళ్ల బ్రిడ్జి వద్ద ఘోర రోడ్డు ప్రమాదం ఒకరు మృతి



**హుస్నాబాద్, మే 20 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** హుస్నాబాద్ పందిళ్ల బ్రిడ్జి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో జిల్లా చంద్రశేఖర్ అక్కడికక్కడే మృతి చెందారు. స్థానికుల సమాచారం ప్రకారం హుస్నాబాద్ నుండి సిద్దిపేట వైపు వెళ్తున్న టీఎస్ 17జే 9325 నెంబర్ గల కారు ముందుగా వెళ్తున్న స్కూటీని వెనుక నుండి ఢీకొట్టింది. ప్రమాద సమయంలో స్కూటీపై ప్రయాణిస్తున్న చంద్రశేఖర్ గాల్లో ఎగిరిపడి కారు ఎడమవైపు డోర్‌కు తగిలి సుమారు 200 మీటర్ల వరకు ఈడ్చుకెళ్లినట్టు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. తీవ్ర గాయాలతో అధిక రక్తస్రావం జరగడంతో ఆయన అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. కారు డ్రైవర్ కామారెడ్డి జిల్లా నుశ్రుల్లాబాద్‌కు చెందిన మాలోతు సవాయి నాయక్‌గా గుర్తించారు. సమాచారం అందుకున్న హుస్నాబాద్ ఎస్సై లక్ష్మారెడ్డి సంఘటన స్థలానికి చేరుకొని పరిస్థితిని పరిశీలించారు. కారును స్వాధీనం చేసుకొని డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చంద్రశేఖర్‌కు భార్య అరుణ, కుమారుడు మనోజ్ కుమార్ ఉన్నారని తెలిసింది. ఈ ఘటనపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై లక్ష్మారెడ్డి తెలిపారు. హుస్నాబాద్‌లో జరిగిన ఈ ప్రమాదం స్థానికులను కలచివేసింది.

## కళలకు నెలవు మెదక్ జిల్లా

**-జిల్లా అదనపు కలెక్టర్ నగేష్..**



**పాపన్నపేట (మెదక్) మే 20 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** మెదక్ జిల్లా కళలకు నెలవని జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ పేర్కొన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా కలెక్టరేట్ మీటింగ్ హాల్లో యువజన కేంద్రాల శాఖ ఆధ్వర్యంలో బుధవారం జానపద,సంస్కృత కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ.. మెదక్ జిల్లా కళలకు నెలవన్నారు. వివిధ సంస్కృతి సాంప్రదాయాలకు పెట్టింది మారుపేరు అని అన్నారు. భవిష్యత్ లో కళలకు మరింత గుర్తింపు తేవాలన్నారు. విద్యార్థుల జానపద డ్యాన్స్ అలరించాయి. జానపద డ్యాన్స్ లో ప్రతిభ చూపించిన విద్యార్థుల ప్రశంస పత్రము అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన ,క్రీడల అధికారి రమేష్, జిల్లా పరిశ్రమల అధికారి ప్రకాష్ రావు, తాసిల్దార్లు పాల్గొన్నారు.

# సామాన్యుడిపై ధరల పిడుగు

## భారీగా పెరిగిన గ్యాస్, పెట్రోల్, నిత్యావసరాలు





- భారంగా వంటిల్లు.. పేదవాడికి దూరమవుతున్న మాంసం
- వంట నూనెలు, కూరగాయలూ కూడా..
- పేద, మధ్యతరగతి ప్రజల జీవన విధానంపై తీవ్ర ప్రభావం

**ఆమనగల్లు, మే 20 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** నిత్యావసరాల ధరలు విపరీతంగా పెరిగిపోవడంతో సామాన్యుడి బతుకు భారమవుతోంది. ప్రపంచ దేశాలలో యుద్ధ ప్రభావం వల్ల గ్యాస్, పెట్రోల్, డీజిల్ కొరతతోపాటు నిత్యావసరాల ధరలు కూడా పెరగడంతో పేద, మధ్య తరగతి వారి జీవన శైలిపై తీవ్ర ప్రభావం పడుతోంది. ప్రస్తుత పరిస్థితుల్లో పేద, మధ్యతరగతి కుటుంబం నివసించాలంటే నిత్యావసరాలపై కనీసం నెలకు రూ.1,5000 నుంచి రూ.20,000 వరకు వెచి?ంచాల్సి వస్తోంది. విద్యుత్, పాలు, పేపర్ బిల్లు కలిపి అదనంగా మరో రూ.3,000 అవుతుంది. ధరలపై ప్రభుత్వం నియంత్రణ లేకపోవడంతో వ్యాపారులు కొన్ని వస్తువులకు కృత్రిమ కొరత సృష్టించి అధిక ధరలకు విక్రయిస్తున్నారు. హోల్ సేల్, రిటైల్ తేడా లేకుండా ప్రతీ వస్తువుపైనా అధిక ధరలు వసూలు చేస్తుండటంతో పేద, మధ్యతరగతి ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు. వంట నూనెల మంట వంట నూనె ధరలు గత నెలలతో పోలిస్తే 20% నుంచి 30% పెరిగిపోయాయి. మరోవైపు పెట్రోల్, డీజిల్ ధరలు(రూ.3పెంపుతో) తాజాగా 90 పైసల పెంపుతో చుక్కలు చూపుతున్నాయి. ఇక సామాన్యులు మాంసం కొనుగోలు చేయాలన్నా చికెన్ కేజీ రూ.300 పలుకుతోంది. ఆదివారం కుటుంబ సభ్యులంతా కలిసిపూట భోజనం చేయాలన్న మాంసం కోసం రూ.1,000 ఖర్చు చేయాల్సి వస్తుంది. చికెన్, మటన్ ధరలు అమాంతంగా పెరిగిపోయాయి. పెరుగుతున్న ధరలో పేద, మధ్యతరగతి కుటుంబాలు గడవడం కష్టంగా ప్రస్తుతం మారింది. ఏది కొనాలన్నా ఒకటికి రెండుసార్లు ఆలోచించుకుంటున్నారు. ఇక కూరగాయలు ఏది కొనాలన్నా కిలోకు రూ.50 నుంచి రూ.100 ఇవ్వాల్సిందే. ఎండుమిర్చి రూ.250, కంది, మినప్ప గుండు పప్పు ధాన్యాలను కిలో రూ.150 నుంచి రూ.200 చొప్పున మార్కెట్లో విక్రయిస్తున్నారు. పట్టణాలు, గ్రామాల్లో తేడా లేకుండా పలు దుకాణాల్లో ఒకేవస్తువు ధరల్లో చాలా వ్యత్యాసం కనిపిస్తోంది.

# కాంగ్రెస్ పార్టీలో సముచిత స్థానం

**- ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి**





**ఆమనగల్లు, మే 20 నీలగిరి ఎక్స్ ప్రెస్):** కాంగ్రెస్ పార్టీని నమ్ముకున్నవారికి తగిన సమయంలో తగు ప్రాధాన్యతతో సముచిత స్థానంను అధిష్టానం కల్పిస్తుందని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. తెలంగాణ పంచాయతీరాజ్ ట్రిబ్యునల్ చైర్మన్ గా నియమితులైన సూధిని రాంరెడ్డి కు కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో బుధవారం పట్టణ కేంద్రంలోని శ్రీ లక్ష్మీ గార్డెన్స్ ఫంక్షన్ హాల్లో ఘనంగా సత్కరించి అభినందించారు. అనంతరం మాడుగుల మండల పార్టీ అధ్యక్షుడు బట్టు కిషన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఫ్యూచర్ సిటీ దేశానికి ఆదర్శంగా నిలుస్తుందని ఎమ్మెల్యే తెలిపారు. గత ప్రభుత్వంలో అభివృద్ధికి నోచుకోని వెనుకబడిన పాలమూరు జిల్లా సమగ్ర అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమని చెప్పారు. ఫ్యూచర్ సిటీ నిర్మాణంతో ఈ ప్రాంత నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభిస్తాయని, రియల్ ఎస్టేట్ రంగానికి బంగారు భవిష్యత్తు ఉంటుందని ఆయన పేర్కొన్నారు. రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఈ ప్రాంతంలో సాగు భూములను కొనుగోలు చేయవద్దని ఇతర భూములు కొనుగోలు చేసి వాటిలో పరిశ్రమలు స్థాపించి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని ఆయన సూచించారు. సీఎం రేవంత్ రెడ్డి హయంలో జిల్లాలోని పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేసేందుకు ఏటా ప్రభుత్వం 20 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చినట్లు ఆయన వివరించారు. రాష్ట్ర అభివృద్ధి కోసం సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రణాళిక బద్ధంగా ముందుకు సాగుతుందని చెప్పారు. నల్లమల ముద్దుబిడ్డ ఈ ప్రాంత వాసి రేవంత్ రెడ్డి హయంలో రాష్ట్రం సర్వతో ముఖాభివృద్ధి చెందుతుందని కల్వకుర్తి నియోజకవర్గం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందని ఆయన చెప్పారు. అభివృద్ధి కోసం ప్రజా ప్రతినిధులతో పాటు పార్టీ శ్రేణులు పోటీ పడాలని ఆయన సూచించారు. పంచాయతీరాజ్ ట్రిబ్యునల్ చైర్మన్ గా రాంరెడ్డిని నియమించి ప్రభుత్వం ఆయనకు సముచిత స్థానం ఇచ్చి గౌరవించిందని ఆయన పదవికి వన్నె తెచ్చి ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తారని ఆయన పేర్కొన్నారు. నూతన చైర్మన్ రామ్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వం తనకు అప్పగించిన బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహించి పదవికి వన్నె తెస్తానని, సర్పంచ్ లు సమస్యలు సృష్టించుకుని ట్రిబ్యునల్ ను ఆశ్రయించవద్దని సూచించారు. కార్యక్రమంలో అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ, విద్యా కమిషన్ సభ్యుడు చారకొండ వెంకటేష్, పంచాయతీ ట్రిబ్యునల్ సభ్యుడు కృష్ణ కుమార్ గౌడ్, ఏఎంసీ చైర్ పర్సన్ గీత, మున్సిపల్ చైర్మన్ పత్య నాయక్, నాయకులు సూదిని పద్మా రెడ్డి, మనోహర్ రెడ్డి, బాలాజీ సింగ్, కొత్త కురుమ శివకుమార్, టీపీసీసీ సభ్యులు అయిళ్ల శ్రీనివాస్ గౌడ్, శ్రీపాతి శ్రీనివాస్ రెడ్డి, ఆనంద్ కుమార్, యాట నరసింహ, యాచారం వెంకటేశ్వర్లు గౌడ్, డైరెక్టర్ వస్పుల శ్రీశైలం, గుర్రం కేశవులు, డిసిసి అధికార ప్రతినిధి శ్రీనివాస్ రెడ్డి, కేశవరెడ్డి, రమణారెడ్డి, నిట్ట నారాయణ, తెల్గమల్ల జగన్, కృష్ణ నాయక్, కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, వస్పుల శ్రీకాంత్, ఫరీద్, రఘు రాములు, ప్రభాకర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, చందోజీ, కాలే మల్లయ్య, పోలేపల్లి శ్రీనివాస్ రెడ్డి, మానయ్య, పిఎసిఎస్ చైర్మన్ లు, సర్పంచులు, ఉప సర్పంచులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, వార్డు సభ్యులు, సింగిల్ విండో డైరెక్టర్లు, డిసిసి, బ్లాక్, మండల, గ్రామ కాంగ్రెస్ నాయకులు, పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాల్లో జాప్యం నివారించాలని

# తహసీల్దార్‌కు బీజేపీ నేతల వినతి



**మానకొండూర్, మే 20 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** మండలంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో జరుగుతున్న జాప్యాన్ని నివారించాలని, తాలు--తరుగు పేరుతో సాగుతున్న దోపిడీని అరికట్టాలని, వర్ష సూచన ఉన్నందున కొనుగోళ్లు సత్వరమే పూర్తి చేయాలని బీజేపీ మండల అధ్యక్షుడు కంది రాజి రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. రాజీ రెడ్డి మాట్లాడుతూ, రైతులు నెల రోజులుగా కొనుగోలు కేంద్రాల్లో పడిగాపులు కాస్తూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ప్రభుత్వ నిర్లక్ష్యం, ప్రణాళికా లోపం కారణంగా కొనుగోళ్లు సకాలంలో పూర్తి కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. నాణ్యమైన ధాన్యాన్ని కావాలనే బి-కేటగిరి కింద జమ చేసి, క్వింటాల్‌కు రూ.20 వరకు తక్కువ ధర చెల్లిస్తూ మిల్లర్లు లక్షల రూపాయలు దోచుకుంటున్నారని ఆరోపించారు. రైతులకు కాటా చిట్టి ప్రకారం పూర్తి పేమెంట్ చెల్లించాలని, తాలు--తరుగు పేరుతో అదనపు కిలోలు తగ్గించే దోపిడీని తక్షణమే ఆపాలని, నిబంధనలు ఉల్లంఘించే మిల్లర్లపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. వర్ష సూచన ఉన్నందున తార్పాలిన్లు తక్షణమే అందుబాటులోకి తేవాలని, అదనపు లారీలను ఏర్పాటు చేసి రెండు మూడు రోజుల్లో ధాన్యం పూర్తిగా మిల్లులకు తరలించాలని కోరారు. రైతు సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం తక్షణమే స్పందించి కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని, లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి శీలం కుమార్ యాదవ్, ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అప్పని తిరుపతి, జిల్లా ప్రధాన కార్యదర్శి మియాపురం లక్ష్మణ చారి, మండల ఉపాధ్యక్షులు పోచంపల్లి శ్రీనివాస్, ఆరెల్లి శ్రీహరి, మండల కార్యదర్శి కోలా శ్రీనివాస్, కిసాన్ మోర్చా మండల ప్రధాన కార్యదర్శి గాడిచర్ల భూమయ్య, బీజేవైఎం మండల అధ్యక్షుడు కొండ్ర వరప్రసాద్, నాయకులు మాచర్ల కోటేశ్వర్, మా దాస్ కుమార్, అంతోజు రమేష్ తదితరులు పాల్గొన్నారు. రైతులకు న్యాయం చేయాలని, కొనుగోలు కేంద్రాల్లో జాప్యం నివారించాలని బీజేపీ నేతలు తహసీల్దార్‌ను కోరారు.